ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 22-07-2026 పేజీలు : 16

## కొడంగల్ అభివృద్ధి పనుల్లో
# వేగం పెంచండి

**-ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనుల్లోనూ వేగం పెరగాలి**
**-ఆగస్టు 30 న మళ్లీ వస్తా...**
**-పురోగతిపై సమీక్ష చేసి ఇక్కడే బస చేస్తా --ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ ను సీఎం పరిశీలించారు. అనంతరం అక్కడే కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

16 పేజీలో...

## వెల్టూరులో అనుమానాస్పద
# డీఏపీ పట్టివేత

**200 బస్తాలు స్వాధీనం..**
**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



15 పేజీలో...

## కాంకేర్ జిల్లాలో
# భారీ మావోయిస్టు డంప్ ధ్వంసం

**మరియు భారీగా మందుగుండు సామగ్రి స్వాధీనం**

చర్ల , జులై 21 (విజన్ ఆంధ్ర): కాంకేర్ జిల్లాలోని కోయిలిబేడ మరియు నారాయణపూర్ సరిహద్దు ప్రాంతంలో భద్రతా బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ మావోయిస్టు డంప్ భగ్నం చేయబడింది, బస్తర్ రేంజ్ ఐజీ బద్రి నారాయణ్ మీనా, బీఎస్ఎఫ్ డీఐజీ దీపక్ తివారీ, కాంకేర్ ఎస్పీ నిఖిల్ రాఖేచా మరియు 40వ బెటాలియన్ బీఎస్ఎఫ్ కమాండర్ రణధీర్ సింగ్ గిల్ ఆదేశాల మేరకు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల్లో మావోయిస్ట్ నిర్మూలన ప్రచారం నిరంతరంగా కొనసాగుతోంది. కోయిలిబేడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్పరాస్ మరియు గుమ్‌చూర్ సరిహద్దు గ్రామాల మధ్య ఉన్న అటవీ కొండ ప్రాంతంలో సోమవారం డీఆర్జీ, బీఎస్ఎఫ్ మరియు బీడీఎస్ బృందాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి, ఈ తనిఖీల్లో భద్రతా బలగాలకు మావోయిస్టు లు దాచిపెట్టిన భారీ డంప్ లభించింది ఈ ఆపరేషన్‌లో ఇన్సాస్ రౌండ్లు, రైఫిల్ రౌండ్లు, ఎస్ఎల్ఆర్ రౌండ్లు, ఎంఎం రౌండ్లు, బ్లాంక్ రౌండ్లు, బీజీఎల్ సెల్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, కోమ్డ్ క్లాత్, స్టీల్ బాక్సులు, మందులు



మరియు ఇతర నక్సల్ సామగ్రి స్వాధీనం చేసుకోబడ్డాయి, భద్రతా కారణాల దృష్ట్యా బీడీఎస్ బృందం బీజీఎల్ సెల్స్, డిటోనేటర్లు మరియు కార్డెక్స్ వైర్‌ను అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసి ధ్వంసం చేసిందిఈ విజయవంతమైన ఆపరేషన్‌లో బీఎస్ఎఫ్ 40వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ అంకుష్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మహేంద్ర సింగ్, రజత్ జెఫ్, రోషన్ లాల్ మీనా మరియు డీఆర్జి టీమ్ కమాండర్ ఏఎస్ఐ చంద్రశేఖర్ ఠాకూర్ తదితర బలగాలు పాల్గొని సమర్ధవంతంగా విధులను నిర్వర్తించారు.

## లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ
# అరెస్ట్ అప్రజాస్వామికం



**- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 21 : జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

12 పేజీలో...

## బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**- పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ జులై 21:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వేను నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 100% పూర్తి చేయాలని, రాష్ట్రంలోని ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ పని చేయాలని ఆయన అన్నారు.



# ఏలినోవా పై తొలి సమావేశం

**-నిపుణుల కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి వెల్లడి,**

ఈనెల 22న ప్రజాభవన్‌లో నిపుణుల కమిటీ తొలి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీఆర్కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ బృందంతో చిన్నారెడ్డి సమావేశమై రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

బిఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన నివేదిక, సూచనలు అందించేందుకు ప్రభుత్వం ఈ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీకి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి కన్వీనర్‌గా, మరో 25 మంది ప్రతినిధులు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై రైతు కమిషన్ రూపొందించిన రెండు ప్రత్యేక నివేదికలను ఈ సందర్భంగా నిపుణుల కమిటీ చైర్మన్ చిన్నారెడ్డికి కమిషన్ బృందం అందజేసింది.

# మాంటిస్సోరి హైస్కూల్‌లో మాక్ ఎన్నికలు..

**విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యానికి నాంది**

సిద్దిపేట జిల్లా (హుస్నాబాద్), జూలై 21 : రేపటి బాధ్యతాయుతమైన ఓటర్లుగా, సమాజానికి నాయకత్వం వహించే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో హుస్నాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో వినూత్నంగా మాక్ ఎన్నికలు నిర్వహించారు. నిజమైన ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబించేలా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి, ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నామినేషన్ నుంచి ప్రచారం, రహస్య ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో విద్యార్థులే అభ్యర్థులుగా బరిలోకి దిగి తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు తమ హామీలను వివరిస్తూ ప్రచారం చేశారు. అనంతరం విద్యార్థులు రహస్య బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాఠశాలలో నిజమైన ఎన్నికల సందడి నెలకొంది. పోలింగ్ ముగిసిన అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, బాధ్యతాయుతమైన ఓటు హక్కు, నాయకత్వ లక్షణాలపై



అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి కార్యాచరణల ద్వారా చిన్నప్పటి నుంచే ప్రజాస్వామ్య స్ఫూర్తి, బాధ్యతాయుతమైన పౌరసత్వం, నిర్ణయ సామర్థ్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగిన ఈ మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్య పండుగను ఆస్వాదించారు. విజేతలను అభినందించిన నిర్వాహకులు, పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ వారి క్రీడాస్ఫూర్తిని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, ఏహెచ్‌ఎం సునీల కుమారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ "మహిళా బిల్లు" ముసుగులోని డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

**న్యూఢిల్లీలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మహాధర్నాను అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**

శంకర్‌పల్లి; జూలై 21 (విజన్ ఆంధ్ర): అక్రమ మహిళా బిల్లుకు వ్యతిరేకంగా న్యూఢిల్లీ కేంద్రంగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను అక్రమంగా అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసుల చర్యలను రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.

# సర్ పై విస్తృత సమావేశం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి కార్యాలయంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు, కూకట్పల్లి పార్టీ ఇంచార్జి బండి రమేష్ విస్తృత సమావేశం నిర్వహిచారు. సర్ ఆగస్టు 3 తో ముగియనుండటంతో పార్టీపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఇంటింటికి ఓటర్ ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, బి ఎల్ ఏ, లకు ఎదురవుతున్న సమస్యలు గురించి చర్చించారు,ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని, దొంగ ఓట్ల నమోదుపై జాగ్రత్త గా ఉండాలని , ప్రతి ఓటర్ కి సర్ యొక్క ప్రాముఖ్యతను వివరించాలని, ఈ పత్రాలను సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోతారని తెలియచేప్పే బాధ్యత బి ఎల్ ఏ, లు తీసుకోవాలని రమేష్ సూచించారు.

పదవులు ఇచ్చింది పనిచేయడానికి కానీ, హోదా కోసం కాదని, పార్టీకోసం పనిచేసేవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర మనందరి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఉందన్నారు, పార్టీలో సీనియర్ నేతలను కలుపుకుపోయి పార్టీని బలోపేతం చేయాలని రమేష్ సూచించారు.

జి హెచ్ ఎం సిఎన్నికలు మనకు సెమీఫైనల్ లాంటివని ,ఈ సారి ప్రతి డివిజన్ లో త్రిముఖ పోరు ఉండబోతున్నారు, పనిచేసే ప్రతి



ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ,పార్టీలో పదవులు బండిరమేష్ ఇష్టం కాదని,గాంధీభవన్ ఆదేశాల మేరకు అందరం కలిసి పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని తెలిపారు, సర్ఇంచార్జి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బి ఎల్ ఏ, ఫామ్స్ సబ్మిషన్ తో పాటు డేటా కూడా సేకరించాలని, రాబోయే ఎన్నికల్లో అది మనకు ఉపయోగపడుతుందని సూచన చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్ జిల్లా ఇంచార్జి సుబ్రహ్మణ్యం, కూకట్పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,తూము వేణు డివిజన్ అధ్యక్షులు, మహిళా, మైనారిటీ అధ్యక్షులు, నియోజక వర్గ యువజననేతలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మండల కాంగ్రెస్‌లో కొత్త సారధి బొల్లారం వెంకటరెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మండల అధ్యక్షుడు

శంకర్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నియామకాల ప్రకారం... శంకర్‌పల్లి మండలాధ్యక్షుడిగా బొల్లారం వెంకటరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీ అధ్యక్షుడిగా నియమించి నందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మార్చడం, గ్రామస్థాయి నుంచి కార్యకర్తలకు సమన్వయం కల్పించడం, ప్రజా సమస్యలపై పార్టీ స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని తెలియజేశారు.



# వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలి..

**-విద్యుత్ తో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.**
**-విద్యుత్ అంతరాయంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదు.**
**-బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజు**

కొండాపూర్ విజన్ ఆంధ్ర జూలై 21: పంట పొలాల వద్ద కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది అని కరెంటు సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజు అన్నారు. మంగళవారం కొండాపూర్ మండలం పరిధిలోని మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజనసేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ దప్పు రాజు మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ అనంతసాగర్ సైదాపూర్ గంగారం, మారేపల్లి, సి.కోనాపూర్, మన్సాన్పల్లి గ్రామాల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పంట పొలాలు ఎండిపోతున్నాయని కరెంటు సమయం తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా యని రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని విద్యుత్ అధికారులకు తెలుపుతున్న సరి చేయడం లేదని ఆరోపించారు. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేల ఒరిగినాయి. ప్రమాదంలో ఉన్నాయని కొన్ని స్తంభాల వద్ద విద్యుత్ తగిలే అవకాశాలు పాత స్తంభాల వద్ద



హైట్ గా ఉన్న కొత్త స్తంభాలను పెట్టాలని లేనిపక్షంలో మెండుగా ప్రమాదాలు ఉన్నాయని అన్నారు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కొండాపూర్ మండలంలో కరెంట్ నిరంతర సరఫరాలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లైన్మెన్ల పనితీరు సరిగా లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొండాపూర్ మండలంలో నిరంతరంగా విద్యుత్ సరఫరా రైతులకు, గృహ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఇలాగే కలిగిస్తే బహుజనసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని దప్పు రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ,దుర్గయ్య ,పాషా, మల్లేశం పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో వడ్డెరలను ఎమ్మెల్సీగా నిర్మించాలి



చిత్తూరు జులై 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ నందు గవర్నర్ కోటాలో వడ్డెరలను ఎమ్మెల్సీగా నిర్మించాలని వడ్డెర విజయభేరి అధ్యక్షులు బండా రామచంద్రయ్య కోరారు. గతంలో ఎన్నికల సమయంలో పాదయాత్రల యందు గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూటం ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నికల ఎప్పుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వడ్డెరలో ఆర్థికంగానూ విద్యాపరంగానూ రాజకీయంగానూ వెనుకబడి ఉన్నారని వీరికి ఎమ్మెల్సీ కోటలో ఎమ్మెల్సీగా ఇస్తామని అలాగే సత్పాల్ కమిటీ యొక్క నివేదిక ప్రకారం ఎస్టీలో చేరిస్తామని పదేపదే ఎన్నికలనప్పుడు హామీలు ఇవ్వడం జరిగిందని ఇకనైనా వడ్డెళ్ళపై దయచూపి మాకు మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టాలని అలాగే గవర్నర్ కోటా నందు తప్పక మా వడ్డెరలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్ వాన్ని ఆయన ఒక ప్రకటనలో కోరారు

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వృత్తి కళాకారుల్ని ఆదుకోండి - రాష్ట్ర అధ్యక్షులు

విజన్ ఆంధ్ర బాల్కొండ (నిజామాబాదు) జులై 20 :- తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రీ సోమ క్షత్రియ నకాష్ వృత్తి కళాకారుల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంక్షేమ సొసైటీ రాష్ట్ర సాధన సమరయోధుల గుర్తింపు పత్రాల సంఘం ఉ తెలంగాణ రాష్ట్ర శ్రీ సోమ క్షత్రియ " నఖాష్ " సంఘర్షణ సమితి అధ్యక్షులు బి. ఆర్. నర్సింగ్ రావు, సోమవారం హైదరాబాద్ లోని అమరవీరుల భవనంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమ కారుల గుర్తింపు కే.కే కమిటీ (కేశవరావు కమిటీ) ముందు వివరిస్తు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా " శ్రీ సోమ క్షత్రియ (నఖాష్ ) కుల వృత్తి పనిముట్లతో రోడ్లమీద పనులు చేస్తూ ఉద్యమంలోపాల్గొన్నారని మాతో పాటు పద్మశాలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి కులాలకు చెందిన వారు కూడా పాల్గొన్నారని సభకు వివరించారు." శ్రీ సోమ క్షత్రియ (నఖాష్ )" కులానికి చెందిన సాధారణ విద్య శిక్షణ,వ్యాయామ విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగులు తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని ఆశతో రోడ్ల మీద కబడ్డీ, ఖో.. ఖో..వాలీబాల్ ఆడీ ఉద్యమంలో పాల్గొన్నారని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డీ.ఎస్.సి ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయలేదని మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్న నిరుద్యోగులను టీచర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల్ని నియమిస్తూ నెలకు రూ 5000 రూపాయలు ఇచ్చి ఐదు సంవత్సరాలు ఉద్యోగం చేయాలని విభజన చేస్తూ డీ. ఎస్. సి నిర్వహించా లని నర్సింగ్ రావు కమిటీ చేశారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ." శ్రీ సోమ క్షత్రియ (నఖాష్ )" కులం వారందరితో పాటు ఉద్యమంలో పాల్గొన్న వివిధ కులాల వారందరికీ గుర్తింపు కార్డులతో పాటు, డబల్ బెడ్ రూములు నెల పెన్షన్ 250 గజాల ప్లాట్స్ ఇవ్వాలని కమిటీ కి సూచించారు. సోమవారం రోజు జరిగిన సమావేశంలో బి. ఆర్. నర్సింగ్ రావు, డా, దాసరి పవన్ కుమార్,సత్యావె సంతోష్ కుమార్ తో పాటు నిజామాబాద్ కామారెడ్డి నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల ఉద్యమ కారులు సుమారు 150 వరకు పాల్గొన్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీ లో కమిటీ చైర్మన్ కే. కేశవరావు, సభ్యులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్,మోతె శోభన్ రెడ్డి సమావేశ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.



# కూకట్‌పల్లిలో వైభవంగా శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : కూకట్‌పల్లి శాంతినగర్‌లోని కుర్తాళ శ్రీ సిద్ధేశ్వర పీఠం విభాగము శ్రీ వారాహి, శ్రీ రాజశ్యామల, దశమహావిద్య పరివార సమేత శ్రీ లలితా కామేశ్వరి దివ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలు గత ఆరు రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. సోమవారం మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ వారాహి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు కుటుంబ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు విశేష పంచామృతాభిషేకం, మహిళలతో కుంకుమార్చన, విశేష హోమాలు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం భక్తులతో



పారాయణం నిర్వహించిన అనంతరం నక్షత్ర హారతిని వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వారాహి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోగా, వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య నవరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# తెలంగాణలో మాతాశిశు సంరక్షణ భేష్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పనితీరుకు కేంద్రం ప్రశంస,

ప్రోత్సాహకంగా రూ.200 కోట్ల అదనపు నిధులు మంజూరు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మాతా–శిశు ఆరోగ్య సేవల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యుత్తమ పనితీరు కనబరిచిందని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.

ఈ మేరకు ప్రోత్సాహకంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసిందని సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ అదనపు నిధులను రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మాతా–శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర నిధులతో ఎంపిక చేసిన హాస్పిటల్స్‌లోని లేబర్ రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్లను జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించేందుకు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు మిడ్ వైఫరీ –లెడ్ కేర్ యూనిట్లు,



కంగారూ మదర్ కేర్ (కేఎంసీ) వార్డులు, లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్లను కూడా ఆయా దవాఖానల్లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కేంద్రం అందించిన ఈ నిధులు రాష్ట్రంలో మాతృ, నవజాత శిశు మరణాలను తగ్గించడంలో ఉపయోగపడతాయన్నారు.

ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌లో సామాన్య ప్రజలకు నాణ్యమైన మాతా–శిశు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ నిధులతో అధిక ప్రసవాలు జరిగే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో తల్లి, గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేలా అడ్వాన్స్‌డ్ ఎక్విప్మెంట్‌తో కూడిన వ్యవస్థలను అందుబాటులోకి తేనున్న ట్లు వెల్లడించారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం

**ఒకే అంశంపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడంపై ఫైర్**

**కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేంటని ప్రశ్న**

**ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదు**

**స్వయంగా కోర్టేనని వ్యాఖ్యానించిన జడ్జి**

**విచారణకు స్వయంగా హాజరైన కమిషనర్**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):ప్రైవేటు భూమి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే అంశానికి సంబంధించి మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనక కారణమేంటని ప్రశ్నించింది. ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ చట్టానికి అతీతులు కాదని పేర్కొంది.

కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నంతకాలం వాటిని తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామం సర్వే నంబర్లు 1, 2లోని 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ శాంతా శ్రీరాం కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ విచారించారు.

పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.హరీశ్ కుమార్ వాదిస్తూ, కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు భారీ బలగాలతో వచ్చి ప్రహరీ గోడతో పాటు నిర్మాణాలను కూల్చివేశారని తెలిపారు. ఇదే అంశంపై ఇప్పటికే రెండు కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. కోర్టు ఉత్తర్వులు చూపించినా లెక్కచేయకుండా పిటిషనర్‌పై దౌర్జన్యానికి పాల్పడి, అనంతరం పోలీసు కేసు నమోదు చేసి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే నిర్బంధించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, అవసరమైతే కమిషనర్‌ను బలవంతంగా కోర్టు ముందు హాజరుపరచాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో రంగనాథ్ స్వయంగా సాయంత్రం 6.30 గంటలకు కోర్టులో హాజరయ్యారు. విచారణ సందర్భంగా ఆయనను ఉద్దేశించి న్యాయమూర్తి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధిక్కరణ పరిపాటిగా మారిందా? అంటూ ప్రశ్నించారు. ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని వ్యాఖ్యానించారు. కోర్టు ఉత్తర్వులను అపహాస్యం చేయడం తగదని, ఏ పని చేసినా చట్టానికి లోబడే చేయాలని స్పష్టం చేశారు.

**ఉత్తర్వులు ఎందుకు ఉల్లంఘించారు?**

ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉండగా వాటిని ఎందుకు ఉల్లంఘించారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని రక్షిస్తున్నామనే పేరుతో ప్రైవేటు భూమిలోకి ఎలా ప్రవేశిస్తారని నిలదీశారు. ఇప్పుడు అది రక్షణ శాఖ భూమి అని, చెబుతున్నట్లయితే సంబంధిత శాఖను ఎందుకు ప్రతివాదిగా చేర్చలేదని ప్రశ్నించారు. డివిజన్ బెంచ్ ఉత్తర్వులు అమల్లో ఉండగానే వాటికి విరుద్ధంగా వ్యవహరించడం న్యాయ ప్రక్రియలో జోక్యం చేసుకున్నట్లేనని వ్యాఖ్యానించారు. హైడ్రా తరఫున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జీవిఎల్ఆర్ సర్వే నంబర్ 243లో 119 ఎకరాలు ప్రభుత్వ భూమి అని, సర్వే పూర్తి చేసి విభజన చేపట్టేందుకు కొంత గడువు ఇవ్వాలని కోరారు.

# రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన

## -మర్కుక్ మండల వ్యవసాయ అధికారి రాము



మర్కుక్ విజన్ ఆంధ్ర జూలై 21: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమున్న వరి పంట సాగును తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన పత్తి,కంది,పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ,నేల తేమను కాపాడే యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. వ్యవసాయ శాఖ సూచించిన పంటలనే సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు వివరించారు. రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైన సాంకేతిక సలహాల కోసం తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిల్ల బాల నర్సయ్య,టెక్నికల్ అసిస్టెంట్ రాజు,పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్,వార్డు సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిత్తారమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఆషాఢమాస బోనాల సందర్భంగా మూసాపేట్‌లోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో భక్తుల కోలాహలం మధ్య బోనాల ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రప్రజలందరికీఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల ఐక్యతను, భక్తి భావాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీనివాసరావు, కర్ర పెంటయ్య, గురజాల ఎల్లేష్, మల్లేష్ యాదవ్, కలికోట శంకర్, సయీమ్, వాసుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ పూజ కార్యక్రమం

## -పూజలో పాల్గొన్న సర్పంచ్ భాస్కర్,ఉప సర్పంచ్ మహేష్



మర్కుక్ విజన్ ఆంధ్ర జూలై 21 : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని కాశిరెడ్డి పల్లి లో గ్రామంలో మంగళవారం నాడు 41 రోజుల హనుమాన్ మండప పూజ కార్యక్రమం స్థానిక సర్పంచ్ భాస్కర్,ఉప సర్పంచ్ మహేష్ లు గ్రామస్తులతో కలసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు,గ్రామ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

# పిహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ...



కుకునూరుపల్లి, జులై 21,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి ధనరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉ ండి సేవలందించాలన్నారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్, సేవా సంఘం స్టాఫ్ జీఎన్ఎం మౌనిక, ఓఆర్ విజయ, పిఈ కవిత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జలసిరి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీఓ ఆండాలమ్మ

విజన్ ఆంధ్ర-- సిర్గాపూర్, జూలై 21 : సిర్గాపూర్ మండలంలోని కడపల్, ఖాజాపూర్, గోసాయిపల్లి గ్రామాల్లో చేపడుతున్న జలసిరి కార్యక్రమం పనులను మండల అభివృద్ధి అధికారి జి ఆండాలమ్మ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మ్యాజిక్ సోక్ పిట్‌లు, డ్రెయిన్ ఎండ్ సోక్ పిట్‌లు, ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ తదితర నీటి సంరక్షణ పనులను పరిశీలించి, పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో చేపడుతున్న జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బ్రహ్మం, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు , కడపల్ సర్పంచ్ విమల విఠల్ రెడ్డి , ఖాజాపూర్ సర్పంచ్ రమ్య తుకారాం, గోసాయిపల్లి లక్ష్మి సర్పంచ్ గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ , ఎంపీవో

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఉనికి కోసం అనవసర ఆరోపణలు చేస్తున్నారు

## - జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గా ఎల్ నినో ప్రకృతి విపత్తు పై కేంద్రం నుండి డిమాండ్ చేసి చేతనైతే రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి నిధులు తీసుకురావాలి - మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట జూలై 21 విజన్ ఆంధ్ర : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తన రాజకీయ ఉనికిని చాటుకోవడానికి నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ నినో ప్రకృతి విపత్తు పై కేంద్రం నుండి ఏం నిధులు తీసుకొస్తారో నిలదీసి చేతనైతే రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి రామచంద్రరావు కేంద్రం నుండి నిధులు తీసుకురావాలనీ డిమాండ్ చేశారు.

ఏ సభలోనూ సభ్యుడు కాకపోవడంతో తన అభిప్రాయాలను అధికారిక వేదికపై చెప్పే అవకాశం లేక, అసెంబ్లీ సమావేశాలకు ముందే అనవసర వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ ప్రచారం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యూర్ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతుందని, అక్కడ అన్ని పార్టీలకు తమ అభిప్రాయాలను వెల్లడించే పూర్తి అవకాశం ఉంటుందని తెలిపారు. బీజేపీ తన వైఖరిని తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధుల ద్వారా సభలో వెల్లడించవచ్చని, ముందుగానే గందరగోళం సృష్టించే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తుందని, మెజారిటీ ఉందని ప్రతిపక్షాల గొంతు నొక్కే సంస్కృతి తమది కాదని స్పష్టం చేశారు. గతంలో బీజేపీ ప్రభుత్వం అనేక కీలక చట్టాలను సరైన చర్చ లేకుండానే తీసుకొచ్చిందని గుర్తుచేస్తూ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ప్రతి అంశంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

పార్టీ అధ్యక్ష పదవి ఉన్నప్పటికీ శాసనసభ గానీ, శాసనమండలి గానీ, పార్లమెంట్ గానీ ఏ సభలో సభ్యుడు కాకపోవడం వల్ల సొంత పార్టీ నాయకుల నుంచే తగిన ప్రాధాన్యం లభించకపోవడంతో రామచంద్రరావు నిరాశలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పేదలకు ఇళ్లు రావాలా? వద్దా? అనే విషయంలో బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో కాకుండా ప్రజా సంక్షేమ దృక్పథంతో చూడాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణ పథకంలో కేంద్ర నిధులు ఉన్నాయనే విషయాన్ని చెబుతున్న బీజేపీ నాయకులు, నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే కేంద్రంలోని తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి అదనపు నిధులు తీసుకురావాలని మంత్రి సవాల్ విసిరారు. తెలంగాణకు వచ్చే నిధులు ఎవరి దయాదాక్షిణ్యంతో వస్తున్నవి కావని, రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న పన్నుల్లో తెలంగాణ వాటాగా రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకే కేంద్రం నిధులు విడుదల చేస్తోందని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రజల పన్నుల వాటా లేకుండా కేంద్ర ప్రభుత్వం నడుస్తుందా అనే విషయాన్ని బీజేపీ నాయకులు ఆలోచించాలని మంత్రి అన్నారు. ప్రజల హక్కులను ఉపకారాలుగా చూపించే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని పేర్కొన్నారు.

అనవసర విమర్శలు, దొంకతిరుగుడు మాటలు మానేసి తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి మరిన్ని నిధులు, మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడంపై బీజేపీ నాయకత్వం దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# భారతీయ జనతా పార్టీ భీమాదేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నియామకం



**- దొంగల రాణాప్రతాప్**

**భారతీయ జనతా పార్టీ భీమాదేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించడం పట్ల పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.**

భీమదేవరపల్లి జులై 21 (విజన్ ఆంధ్ర) : మా కుటుంబానికి భారతీయ జనతా పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉంది. నా తాత దొంగల వెంకట్రాజం జనసంఘ్ కాలం నుంచే జాతీయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అనంతరం నా తండ్రి దొంగల కొమురయ్య కూడా ఎన్నో సంవత్సరాలుగా బీజేపీలో నిబద్ధతతో పనిచేస్తూ, జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ఇలాంటి కుటుంబ నేపథ్యాన్ని గుర్తించి నాపై నమ్మకం ఉంచి భీమాదేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ గారికి, గౌరవ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి, సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరీ శంకర్ ముదిరాజ్ గారికి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఖమ్మం వెంకటేశం గారికి, శ్రీ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి, శ్రీ గుర్రాల లక్ష్మారెడ్డి గారికి,శ్రీ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ గారికి. శ్రీ మాచర్ల కుమార్ గారికి, అలాగే ఈ నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, భీమాదేవరపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తాను. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు



# ఖాజాపూర్‌లో రీ-సర్వే గ్రామ సభ

**- భూ రికార్డుల సక్రమీకరణపై అధికారుల అవగాహన**

**- గ్రామ సభలో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ కుమార్**

విజన్ ఆంధ్రా -- సిర్గాపూర్, జులై 21 : సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో భూముల రీ-సర్వే ప్రక్రియలో భాగంగా గ్రామ సర్పంచ్ రమ్య తుకారాం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ కుమార్ హాజరై రీ-సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, భూ రికార్డులను పారదర్శకంగా, కచ్చితత్వంతో రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ గ్రామ సభలో ఖాజాపూర్ సర్పంచ్ రమ్య తుకారాం, రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విలేకరి భూమయ్యకు

**- పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ మఠం బిక్షపతి**

అందోల్ జూలై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం వార్త విలేకరి భూమయ్య కొద్ది రోజుల క్రితం పక్షవాతం (పారాలిసిస్) బారిన పడటంతో మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ మఠం బిక్షపతి పరామర్శించారు. ఈసందర్భంగా భూమయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఆయన త్వరగా కోలుకోవాలని భూమయ్య త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి పాత్రికేయ వృత్తిలో చురుకుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మాజీ మండల ప్రెసిడెంట్ మోహన్ రాథోడ్,మాజీ ఎంపీటీసీ సాయి కుమార్ , ఉప సర్పంచ్ పాండు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాజీంహుస్సేన్ తదితరులు పాల్గొని భూమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.



# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



**ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన లాఠీచార్జిని ఖండించండి. సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు. యువత ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపు .**

భూపాలపల్లి జిల్లా జులై 21 ( విజన్ ఆంధ్ర ) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ నిన్న ఢిల్లీలో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తుంది. నిరసన వ్యక్తం చేస్తుంది, ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు యువజనలు సకలజనులు విద్యార్థులకు యువజనలకు మద్దతుగా నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ, గత కొంతకాలంగా నీట్ పేపరులకై విద్యార్థుల భవిష్యత్తు అందాకారంగా మారిన సమయంలో విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తున్నారు. నీట్ పేపర్ లీక్ అయిన వ్యవహారాన్ని న్యాయ విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది . ఈ నేపథ్యంలో వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా దీక్ష భగ్నం చేసింది. అయినా ఆసుపత్రిలో కొనసాగిస్తున్నారు. దాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఉన్న యువకులు, విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని నిన్న ఢిల్లీ నడిబొడ్డులో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగించిన విషయం మనకు తెలిసిందే. పార్లమెంటు సమావేశాలు జరిగే ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుంది . విద్యార్థులు యువకులపై లాఠీ సార్జీలు, రియల్ గ్లాసులు, బాష్పాయులు వదిలి, పశువులను కొట్టినట్టు కొట్టడం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య. దీన్ని సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ఘటనపై జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని సకల జనులకు విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ముఖ్య కార్యకర్తల సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ .**

**-కొండరెడ్ల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలూ ఉధృతం చేయలని కార్యకర్తలకు పిలుపు .**

**-కొండరెడ్లకు విద్య , ఉద్యోగ , సంక్షేమ రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ .**



విజన్ ఆంధ్రా జులై 22 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : అశ్వారావుపేట మండలం , గోగులపూడి గ్రామంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాల ముఖ్య కార్యకర్తల సమావేశం గురుగుంట్ల బాబురెడ్డి అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ముర్ల రమేష్ మాట్లడుతూ ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాలలో జీవిస్తున్న ఆదిమ తెగకు చెందిన సామాజికంగా , ఆర్థికంగా , విద్య , ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారు అటువంటి కొండరెడ్లకు ప్రభుత్వాలు తీవ్రగం అన్యాయం చేస్తున్నాయి అని విమర్శించారు . అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి కొండరెడ్ల దరికీ చేరుకోవడంలేదన్నారు . ప్రతి బడ్జెట్లో ఆదివాసుల సంక్షేమంకోసం వేలకోట్ల రూపాయల కేటాయిస్తున్నప్పటికీ కొండరెడ్ల మౌలిక సమస్యలు అయిన రహదారులు , విద్యుత్తు తదితర అవసరాలు తీరడంలేదన్నారు . అభివృద్ధి ముసుగులో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో వేలాదిమంది కొండరెడ్లను అడవినుండి దూరంచేసి పునరావసం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు గాలికి వదిలేసాయి , ఈ నాటికి కనీస అవసరాలు తీర్చలేదు అని విమర్శించారు . తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువుగా ఉన్న కొండరెడ్లకు అనేక సంవత్సరాలనుండి సాగుచేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వలేదన్నారు . కనీసం అర్హులైన కొండరెడ్లకు ఇందిరమ్మ ఇల్లులు సైతం ఇవ్వలేకపోయారు అన్నారు . కొండరెడ్లు ఎదుర్కుంటున్న సమస్యలపైన సంఘటితంగా ఉద్యమించాలని పిలుపుని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కథల రామిరెడ్డి , చిప్పల కొమ్మిరెడ్డి , కెచ్చెల మాదవరెడ్డి , ముర్ల కనకారెడ్డి , ఉమ్మల దుర్గారెడ్డి , ఉప్పిశెట్టి కేతిరెడ్డి , వెన్నెల గోపాలకృష్ణ రెడ్డి , వేట్ల ముత్యాల రెడ్డి ,వల్ల రామకృష్ణ రెడ్డి , ముర్ల ముత్యాల రెడ్డి , వెన్నెల రవీంద్రారెడ్డి , గోగుల మంగి రెడ్డి , ఉమ్మల బాస్కర్ రెడ్డి , రాజిరెడ్డి , చిప్పల వెంకన్నబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



# పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సిపిఎం భారీ ప్రదర్శన

**-ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా,**

**-గ్రామసభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలి.. సిపిఎం**

వెంకటాపురం జూలై 21 (విజన్ ఆంధ్ర): మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జోరు వాన సైతం లెక్కచేయకుండా పేద ప్రజలు కదం తొక్కారు... ములుగు జిల్లా వెంకటాపురం మండల మండల కేంద్రం నినాదాలతో మారుమోగింది .

# ఐటీడీఏ ఏటూరునాగారం నందు ఏ. పి. ఓ, ఏ. ఓ. ఎస్. ఓ. పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి

**-తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిసే బాలకృష్ణ**



మంగపేట జూలై21 (విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా ఏటూర్ నాగారంలోనీ తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం మరియు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నెలకొల్పబడిన ఐటీడీఏ ఏటూరునాగారం నేడు గిరిజనులను అభివృద్ధి చేయడానికి దూరంగా అంచివేత స్థితిలో సమాధి చేయడానికి పాడె కట్టిన విధంగా తయారయిందని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిసె బాలకృష్ణ విమర్శించారు. ఏజెన్సీలో గిరిజనుల అభివృద్ధికి కేంద్రబిందువైన ఐటీడీఏలో పరిపాలించే అధికారులు కరువై చెదలు పట్టిన చెట్టు లాగా మారిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసీల స్థితి మారడం లేదని పైపెచ్చు ఐటీడీఏలను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని, ఐటీడీఏలో అడ్మినిస్ట్రేషన్ సరిగా లేక గిరిజనులు ఆఫీసుకు వచ్చి ఏం పనులు కాక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన వాపోయారు ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఐటీడీఏలో ఖాళీగా ఉన్న ఏపీఓ ఏవో ఎస్ ఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో ఆదివాసీలను ఏకం చేసి దశల వారి ఉద్యమ కార్యచరణ రూపొందించి ప్రభుత్వం మెడలు వంచి సాధించుకుంటామని హెచ్చరించారు.

# నిరసనకారులపై పోలీసుల బలప్రయోగం ఖండనీయం

**- సీపీఐ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు మక్బూల్**

చేవెళ్ల, జూలై 21 (విజన్ ఆంధ్ర): ఢిల్లీలో నిరసన దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుదారులపై పోలీసులు బలప్రయోగానికి పాల్పడడం ఖండనీయమని సీపీఐ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన నిరవధిక దీక్షపై పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండనీయమన్నారు. వందలాది మంది పోలీసులతో పాటు వాటర్ క్యానన్లు, రబ్బరు బుల్లెట్లతో అక్కడికి చేరుకుని, కదల్లేని స్థితిలో ఉన్న సోనమ్ వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించడం దుర్మార్గమని విమర్శించారు. ఈ ఘటన కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి...

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**- రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే..**

**- 200 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం..**



బోధన్, జులై 21(విజన్ ఆంధ్ర) : తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు లాభసాటి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ నియోజకవర్గంలోని ఫకిరాబాద్ నుండి ఆచన్ పల్లి వరకు 18కోట్ల రూపాయలతో వేసిన డబుల్ రోడ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుమారు 16కోట్లతో గ్రామాల నుండి డబుల్ లైన్ రోడ్ కు రావడానికి రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యనందించేందుకు 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో తెలంగాణ పబ్లిక్ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. ఈ మోడల్ పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాము, మాజీ అధ్యక్షులు పాషా, ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కు ఆశాడి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**-బావనంద పూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్**



మర్కుక్ విజన్ ఆంధ్ర జూలై 21 : తెలంగాణ పండరీపురం గా పేరుగాంచిన పాండురంగ ఆశ్రమంలో చారిత్రక ఆశాడి ఉత్సవాలు ఈనెల 24 నుండి 26 వరకు జరుగుతున్న సందర్భంగా భక్తోత్సవముగా జరిగే ఆషాడి ఉత్సవాలకు విచ్చేయాలని మంగళవారం నాడు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ను భావానందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తెమ్మ రమేష్,సిద్ధిపేట జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ మర్యాదపూర్వకంగా కలసి పాండురంగాశ్రమ ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ ఈనెల 25వ తేదీ ఏకాదశి రోజు శ్రీ పాండురంగ ఆశ్రమాన్ని సందర్శిస్తారని తెలియజేశారని వారు తెలిపారు.

# ఘనంగా బోనాల పండుగ...



బోధన్, జులై21 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని 36వ వార్డు షర్బతికెనాల్ ప్రాంతంలో ఆషాడ మాసం పురస్కరించుకొని ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, బాజా భజంత్రీల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయకుమారి పాల్గొని బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆరే కటికే సంఘం ఆడ పడుచులు బోనాలు ఎత్తుకొని కాలనీ వాసులతో సర్బత్ కెనాల్ ప్రాంతం నుండి ప్రారంభించి కుమ్మర్‌గల్లీలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాలు సమర్పించి, అనంతరం పాత బస్‌స్టాండ్ సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సభా జావీద్, సంఘం ప్రతినిధులు గంగారాం చౌదరి, రాజూలాల్, మహేష్, రాజేందర్, రాజేశ్వర్, గంగూలాల్, మహిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి పలు సమస్యలపై విజ్ఞప్తిచేసిన జిల్లా అధ్యక్షులు

బాల్కొండ (నిజామాబాదు) విజన్ ఆంధ్ర (ఆర్. సి) జులై 21:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలని కోరుతూ స్థానిక ప్రజల మనో భవాలు లతో కూడిన (36) పేజీలతో విజ్ఞప్తుని నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ అలాగే నిజామా బాద్ జిల్లా మానవ హక్కుల కన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మ రౌతు నరసింగ్ రావు సోమవారం రోజు ముఖ్య మంత్రి గారికి సోమవారం రోజు విజ్ఞప్తి చేసారు. ఇది ఇలా ఉండగా బాల్కొండ లో 1059 లో ఏర్పడ్డ ఖిల్లాను పర్యటక కేంద్రం గుర్తింపు తో పాటు ఖిల్లా మరమ్మతులు చేయాలని, బాల్కొండ లో రెండో విడుతా డబల్ బెడ్ రూముల కేటా యింపుల్లో బాల్కొండ లోని అన్ని కుల సంఘాలకే ఎంపిక బాధ్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. దీని వల్ల ఏ సమస్యలు రావని వారు విజ్ఞప్తి చేసారు. అలాగే బాల్కొండ లో ప్రభుత్వ భూముల రీ సర్వే మల్లి చేసి హద్దు రాళ్లు పెట్టాలని, అలాగే బాల్కొండ లో నిర్మించిన బస్టాండ్ పునరుద్దరణ చేయాలని కోరుతూ ఆర్. టి. సి మేనేజింగ్ డైరెక్టర్ ను కోరారు. బాల్కొండ బస్టాండ్ 2 బస్టాప్ లతో పునరుద్దరణ లో భాగంగా నిర్మల్ నుండి వచ్చే బస్సులు కోత్త బస్టాండ్ ముందు, అలాగే నిజామాబాదు ఆర్మూర్ నుండి వచ్చే బస్సులు మదర్ థెరిస్సా బై రోడ్డు ద్వారా నెహ్రూ నగర్ ద్వారా కోత్త బస్టాండ్ ముందు,నిలుపుదల ఉంటుందని అలాగే రెండో బస్టాప్ వన్నెల్ -బి బస్ స్టాప్ గ ఉండాలని కొరామని అలాగే బాల్కొండ లో సమీకృత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలనీ ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసార





## కేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు - ఎస్సై నారబోయిన సంధ్య

ఏన్కూరు, జులై 21(విజన్ ఆంధ్ర): రోడ్లపై కేజ్ వీల్స్(ఇనుప చక్రాలు) అమర్చిన ట్రాక్టర్లు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నారబోయిన సంధ్య హెచ్చరించారు. ఈ మేరకు మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో రోడ్డుపై ఫుల్ వీల్స్ తో ట్రాక్టర్ నడిపి రహదారి ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన కూచిపూడి నరసింహారావుపై మంగళవారం కేసు నమోదు చేశారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన రహదారులను ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంగా దెబ్బతీయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్ అమర్చి సీసీ రోడ్లపై నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. దీని కారణంగా ప్రజాధనం వృథా కావడంతో పాటు రహదారులపై ప్రయాణించే వాహనదారులు, ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ఎవరైనా ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్ అమర్చి రహదారులపై నడిపి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినట్లయితే, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని ఎస్సై హెచ్చరించారు.

## పాల నురగలా బొగత జలపాతం



వాజేడు,జులై21(విజన్ ఆంధ్ర): తెలంగాణ నయాగరాగా పిలవబడే బోగత జలపాతం ములుగు జిల్లా, వాజేడు మండలం, చీకుపల్లి గ్రామ అడవి ప్రాంతంలో ఉంది. జలపాతం కొండ కోనల మధ్య అద్భుతంగా కనువిందు చేస్తుంది. గత రెండు రోజులుగా తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు బోగత జలపాతం పాలను నురగలా ఎగసిపడుతున్న నీటి తుంపర్లు ఆహారెత్తే ప్రవాహం చూస్తుంటే నిజంగా రెండు కళ్ళు చాలవు. వర్షాలకు జలసిరి నిండుగా రావడంతో ప్రకృతి అందాల మధ్య జలపాతం మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. గలగల శబ్దాలు చేస్తూ, ప్రవహించే పాలధారల నురగలు కక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాల నుండి పర్యాటకులు భారీగా తరలి వస్తారు. ప్రకృతి మాత ఒడిలో సేద తీరుతారు

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ జన్మదిన వేడుకలు

తలకొండపల్లి, జులై 21, (విజన్ ఆంధ్ర): తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలను స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి దంపతులు ఉ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గట్టు ఇప్పలపల్లి గ్రామంలో అజీజ్ ను శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ ఇన్చార్జ్ సంధ్యారెడ్డి,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాములు, భగవాన్ రెడ్డి ,అంజయ్య గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, డేవిడ్, ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...



# పట్టణ ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

## - పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 3వ వార్డులో సఫాయి అప్నా భీమారీ బగావో అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పాత టైర్లలో,కుండలలో రంజాన్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని, డయేరియా,డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని,



స్వచ్ఛతను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బూరుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి,పూదరి వరప్రసాద్,కో ఆప్షన్ మెంబర్ హసన్,శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ సారయ్య,శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కాలని కాపాడాలి

## ప్రభుత్వ భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల డిమాండ్

బెల్లంపల్లి, జూలై 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో హైవే పక్కన జర్నలిస్టులకు కేటాయించిన కాలనీ భూమిని భూ కబ్జాదారుల నుంచి రక్షించాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న వారిపై రెవెన్యూ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కొంతమంది అధికార అండదండలతో ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదన్నారు. జర్నలిస్టుల కాలనీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ ఏరియా భూముల్లో కూడా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తొలగించి రాత్రికి రాత్రే నిర్మాణాలు



చేపడుతున్నారని ఆరోపించారు. శాసనసభ్యులు, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని జర్నలిస్టుల కాలనీని రక్షించి సంబంధిత జర్నలిస్టులకు అప్పగించాలని, మిగిలిన ప్రభుత్వ భూమిలను ఇళ్లు లేని పేదలకు కేటాయించాలని కోరారు.

భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మని రామ్ సింగ్, ఎస్జీకేఎస్ నాయకుడు అంబాల మహేందర్, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. పోచమల్లు, టీయూసీఐ నాయకుడు గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి

## -కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి

బోథ్. జూలై 21. (విజన్ ఆంధ్ర) నీట్ పేపర్ లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం బోథ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష బాధ్యులపై చర్యలు తీసుకోని ,కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీ చార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ప్రజాస్వామ్య భారతదేశంలో మాయని మచ్చగా నిలిచిపోతుందని, దీనికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశ యువతకు విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీ బాధితులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర మంత్రి మండలి నుండి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని భర్తరఫ్ చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమీక్ష నిర్వహించి అవసరమైన సంస్కరణలు చేపట్టాలని, విద్యార్థుల భవిష్యత్తు, ప్రతిభ,కష్టానికి రక్షణ కల్పించేలా పరీక్ష వ్యవస్థను బలోపేతం చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని సాంకేతిక భద్రతను పెంచాలని, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని, సోనం వాంగ్చుక్ ని పోలీసుల ఆధీనంలో నుంచి విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





### ప్రత్యేక ఓటర్ జాబితా సర్వే పట్ల కాంగ్రెస్ శ్రేణులు

# ప్రజలకు అవగాహన కల్పించాలి

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

**- క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

ఉట్నూర్, జులై 21, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించేను. ఓటర్ జాబితా సర్వే పట్ల నాయకులకు అవగాహన కల్పించారు. ప్రతి బూత్ లో పూర్తి స్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చెయ్యాలని, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలి అని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మర్కుక్ విజన్ ఆంధ్ర జూలై 21 :మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో,మర్కుక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి చొరవతో మర్కుక్ మండల పరిధిలోని కర్కపట్ల గ్రామానికి చెందిన బింగి సత్యనారాయణకు మంగళవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి 60,000 రూపాయల చెక్కును మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాల మహేందర్ లబ్ధిదారుడికి అందజేశారు.

## టీబీ రోగులకు పోషణ కిట్ల పంపిణీ..

**45 స్పూటం శాంపిల్స్ ల సేకరణ ..**

**వైద్యాధికారి రవి నాయక్..**

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'టీబి ముక్త్ భారత్' (క్షయ రహిత భారత్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీబి నిర్ధారణ అయిన 26 మంది రోగులకు పోషణ కిట్లను అందజేశారు. పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ.. టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వాడుతూ, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకుంటారని తెలిపారు. దేశాన్ని టీబీ రహితంగా మార్చేందుకు ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

45 స్పూటం శాంపిల్స్ సేకరణ:

క్షయ వ్యాధి ముందస్తు గుర్తింపు చర్యల్లో భాగంగా, మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల నుండి అనుమానితుల యొక్క 45 స్పూటం (కఫం) శాంపిల్స్ సేకరించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఖచ్చితమైన నిర్ధారణ పరీక్షల నిమిత్తం ఈ శాంపిల్స్‌ను జిల్లా కేంద్ర ల్యాబ్‌కు పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్, మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, టీబీ ఎస్.టి.ఎల్.ఎస్ సందీప్, హెల్త్ అసిస్టెంట్లు వీరయ్య, నర్సయ్య, మరియు ఆశా ఆరోగ్య కార్యకర్తలు,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన ఎంసీపీఐయూ




బెల్లంపల్లి జులై 21 విజన్ ఆంధ్ర : ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకత, పరీక్షల నిర్వహణలో జవాబుదారీతనం, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు గత 20 రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి, బలప్రయోగానికి దిగడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, దానిని లాఠీలు, బాష్పవాయు గోళాలతో అణచివేయడం సరికాదన్నారు. విద్యార్థులపై జరిగిన దాడికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. సమావేశంలో ఎంసీపీఐయూ పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడి ఆత్మహత్య

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



జీడిమెట్ల జులై 21 (విజన్ ఆంధ్ర) ; జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జీడిమెట్ల ప్రాంతానికి చెందిన రామోజు చందు (34)కు 2017లో సంధ్యతో వివాహం జరిగింది. వివాహానంతరం దంపతులు జీడిమెట్లలో నివాసముంటూ ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చారు. అయితే, కొంతకాలంగా దంపతుల మధ్య కుటుంబ విభేదాలు తలెత్తడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయని, అనంతరం భార్య తన పుట్టింటికి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పరిణామాలతో చందు తీవ్ర మనస్తాపానికి గురై మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం (జూలై 20) సాయంత్రం సుమారు 5.20 గంటల సమయంలో చందు తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి రామోజు దక్షిణామూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కరువును జయించేలా.. ఉద్యాన పంటల సాగు!

**- జిల్లాలో తీవ్రమైన లోటు వర్షపాతం..**

**- రైతులకు ఉద్యాన శాఖ అధికారి వై మణి**



మల్హర్, జూలై 21 విజన్ ఆంధ్ర : జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని, రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు ఉద్యానవన పంటల సాగు ఎంతో లాభదాయకమని డివిజన్ ఉద్యాన శాఖ అధికారి వై.మణి తెలిపారు. మంగళవారం రైతులతో క్షేత్రస్థాయిలో పలు ఉద్యానవన పంటలను పరిశీలించారు. జిల్లాలో ఇప్పటివరకు 30 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది ఎల్‌నినో ప్రభావంతో కూడిన కరువు పరిస్థితులను సూచిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి తరుణంలో రైతులు సాంప్రదాయ పంటల జోలికి వెళ్లకుండా, స్వల్పకాలిక, బహిరంగ పరాగసంపర్క (ఓపెన్ పోలినేటెడ్) రకాలను ఎంచుకోవాలని సూచించారు.లాభదాయకమైన రకాలు ఇవే..టమోటో: సాహూ, అర్క రక్షక్, పూసా రూబీ (ఓపీ)వంకాయ: మంజరి, ఉత్కర్ష, అర్కా నీలకాంత్ (ఓపీ)బెండకాయ: వీబీహెచ్-11, అర్కా అనామిక (ఓపీ)బీరకాయ: అర్క సుమీత్, పూస నస్దర్కాకరకాయ: అర్కా హరిత్ (ఓపీ), పూసా విశేష్ రకాలు అనుకూలమని అన్నారు. నీటి పొదుపుకై డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ విధానాలు పాటించాలని.ఓపెన్ పోలినేటెడ్, హైబ్రిడ్ రకాలను 70:30 నిష్పత్తిలో సాగు చేయాలని వాతావరణ ఒత్తిడిని తట్టుకోవడానికి పంట నాటిన 30 రోజుల తర్వాత లీటరు నీటికి 5-7 గ్రాముల 19:19:19 ఎన్‌పీకే ఎరువు కలిపి ఆకులపై పిచికారీ చేయాలని కూరగాయల సాగుకు ఎకరానికి రూ.9,600 చొప్పున, మల్చింగ్, పండ్ల తోటల సాగుకు 40% వరకు సబ్సిడీ లభిస్తుంది. ఆసక్తి గల రైతులు జిల్లా ఉద్యానవన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి వై మణి సూచించారు.

# డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

**- కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్**



చేవెళ్ల, జూలై 21 (విజన్ ఆంధ్ర): దామర గిద్ద వార్డులో డ్రైనేజీ సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నాం అని కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ తెలిపారు. మంగళవారం వార్డులో పర్యటించిన ఆయన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. డ్రైనేజీ కాల్వల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని వెంటనే తొలగించి మురుగునీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను నిరంతరం నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన ఆయన, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి. వెంకట్రాములు.**

పరిగి, జూలై21(విజన్ ఆంధ్ర): పరిగి మండల పరిధిలోని జాఫర్ పల్లి, రావులపల్లి, ఖుదావన్ పూర్, కాళ్లాపూర్ గ్రామాలలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియపై ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. వెంకట్ రాములు బిఎల్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో అందుబాటులో లేని, హైదరాబాద్, ముంబై, పూనా తదితర పట్టణాలకు వలసలు వెళ్లిన ఓటర్లకు సంబందించిన ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకోని పూర్తి చేసి ఇవ్వాలనే సమాచారాన్ని వారికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బి. రాజపుల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మహేష్, మంజూల, యాదయ్య, పులిందర్, రెవెన్యూ అధికారి దివ్య, బిఎల్వోలు, పంచాయతీ కార్యదర్శి స్వరూప, శ్రీవాణి, సంధ్యా రాణి, సత్యం, బిఎల్ఎ సూపర్వైజర్ నాగవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, మండల ప్రొఫైల్‌ల రూపకల్పనకు సమగ్ర సమాచారం అందించాలి

**- మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో శాంతమ్మ సమీక్ష సమావేశం**

మర్పల్లి జులై 21 (విజన్ ఆంధ్ర): గ్రామాభివృద్ధి, మండల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో శాంతమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శాంతమ్మ మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి గ్రామ ప్రొఫైల్, మొత్తం మండలానికి మండల ప్రొఫైల్ రూపొందించేందుకు అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, గణాంకాలు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు వివరాలు తదితర అంశాలను ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో సిద్ధం చేసి నిర్ణీత గడువులోగా మండల కార్యాలయానికి సమర్పించాలని కోరారు. అధికారులు సమర్పించే వివరాల ఆధారంగా గ్రామ, మండల ప్రొఫైల్‌లను సమగ్రంగా రూపొందించి భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక, అవసరాల గుర్తింపు, నిధుల కేటాయింపులో వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ పరస్పర సమన్వయంతో సహకరించాలని ఎంపీడీవో శాంతమ్మ సూచించారు. మండల అభివృద్ధికి ఖచ్చితమైన సమాచారం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..!

**- వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి**

**- బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడలో ఉచిత వైద్య శిబిరం..**

**-సుమారు 150 మందికి ఆరోగ్య పరీక్షలు..ఉచితంగా మందుల పంపిణీ..**



మరిపెడ , విజన్ ఆంధ్ర : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు, మరిపెడ గ్రామంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి డాక్టర్ గుగులోత్ రవి, డాక్టర్ కిరణ్ కుమార్ హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ.. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉ ండకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, మరిగించిన నీటిని తాగడం, పోషకాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో సుమారు 150 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. రక్తపోటు, మధుమేహం తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించి, తగిన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత, ఆశ కార్యకర్తలు శ్రీదేవి, అనసూర్య, వినోద్, గ్రూప్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీ ఛార్జ్‌కి నిరసనగా జులై 20వ తేదీన కిరాతక దినంగా ప్రకటించాలి




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 21 : జూలై 20వ తేదీని కిరాతక దినంగా ప్రకటించాలని హుస్నాబాద్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాక్రోచ్ జనతా పార్టీ అధ్యక్షులు అభిజిత్ దుల్కే చలో పార్లమెంట్ శాంతియుత కార్యక్రమంకు ఇచ్చిన పిలుపుమేరకు లక్షల మంది యువత ఢిల్లీ జంతర్ మంతర్ కు లక్షలాదిమంది తల్లి రావడం జరిగిందని,నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమైన బిజెపి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అదేవిధంగా నీటి పరీక్ష రాసి చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని, నీట్ పరీక్ష లీక్ చేసిన,దానికి కారణమైన వారికి కఠిన శిక్షలు వేయాలని, విద్య వ్యవస్థలో సంస్కరణలు తీసుకొని రావాలని నినాదంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఢిల్లీలోని జంతర్ మంతర్ కు తరలి రావడం జరిగిందన్నారు. అయితే బిజెపి ప్రభుత్వం పోలీసులతో ఇతర పోలీసు ప్రత్యేక బలగాలతో యువతను రక్తం చిందే విధంగా ఇష్టమున్నట్టు లాఠీఛార్జ్ చేయడం జరిగిందన్నారు. మహిళలకు, విద్యార్థినులకు పెద్ద ఎత్తున గాయాలయ్యాయని ఇట్టి విషయంలో విపక్ష పార్టీలు ఈ దేశంలో పార్లమెంటు ప్రజలదని ప్రధానమంత్రితో కేంద్ర మంత్రులలో ఎంపీలదో కాదని మాట్లాడటం జరిగిందన్నారు చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులకు గాయాలు కావడం,కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఇంత నిరంకుశంగా ప్రవర్తించినందుకు బీఎస్పీ పార్టీ పక్షాన జులై 20వ తేదీని కిరాతక దినంగా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు ఎలగందుల శంకర్ ,వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి, కార్యకర్తల రక్షణకే మా ప్రాధాన్యత

**బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి**

**- పార్టీ అంతర్గత విషయాలపై మీడియా సమావేశంలో స్పష్టత**

**- సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తన తీరు మార్చుకోవాలని హితవు**

**- రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యం**



గజ్వేల్, 21 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం నుంచి నోటీస్ రావడం అనేది పూర్తిగా పార్టీ అంతర్గత వ్యవహారమని, ఈ విషయాన్ని అందరూ గ్రహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు దారం గురువారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురువారెడ్డి మాట్లాడుతూ ఇటీవల గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసమే నూతన కమిటీని నియమించడం జరిగిందని, తామెప్పుడూ పార్టీకి వ్యతిరేకమైన కార్యక్రమాల్లో పాల్గొనలేదని స్పష్టం చేశారు. బీజేపీ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న నిబద్ధత కలిగిన కార్యకర్తలను కాపాడుకోవలసిన బాధ్యత నాయకులందరిపై ఉ ందన్నారు. సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ చేస్తున్నామన్నారు. తన తీరు మార్చుకోవాలని సూచించారు. పార్టీ పదవిని అడ్డుపెట్టుకుని వసూళ్లకు పాల్పడటం సరైన పద్ధతి కాదని, ఇకనైనా అటువంటి కార్యక్రమాలను స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి, పార్టీని కాపాడేందుకు, బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హితవు పలికారు. గజ్వేల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎంతో బలంగా ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు రాములు, కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, అనంత్ సాయి పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఎల్ఎల సమావేశాలు

--హాజరు కానున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



తాండూరు, జూలై 21:నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశాలు గురువారం మండలాల వారీగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సర నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశాలకు ప్రత్యేక పర్యవేక్షకులుగా టీపీసీసీ నాయకులు కోటిం వినయ్ రెడ్డి, జగదీశ్వర్ రావు హాజరై బూత్ స్థాయి ఏజెంట్ల పనితీరుపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో పాటు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారసింగ్ హాజరవుతారు. ఉదయం 09:30 గంటలకు, తాండూరు పట్టణం 11:00 గంటలకు బషీరాబాద్,12:30 గంటలకు, యాలాల్ లో 02:30 గంటలకు, తాండూరు రూరల్, సాయంత్రం 04:00 గంటలకు, పెద్దేముల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, బిఎల్ఎ లు, క్లస్టర్ ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు సమయానికి హాజరై ఈ సమావేశాలను జయప్రదం చేయాలని పురుషోత్తం రావు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖర్గే జన్మదిన వేడుకలు

జన్నారం, జులై 21 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మల్లిఖార్జున ఖర్గే జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే 84వ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు అజ్మీర నందు నా యక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటు సంబ రాలు చేసుకున్నారు. అనంతరం మండల అధ్యక్షు డు నందు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతు పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వం చేస్తున్న అన్యా యాలను ఎప్పటికప్పుడు లెవనెత్తుతూ ప్రజలప క్షణ పోరాడుతున్న నాయకుడు మల్లికార్జున ఖర్గే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేకల మాణిక్యం, సోహెల్ షా, దాసరి గణేష్, బాదావత్ సుధాకర్ నాయక్, రేగుంట ప్రదీప్, గుగ్లావత్ రవి నాయక్, దాముఖ కరుణాకర్, మామిడిపల్లి ఇం దయ్య, షఫీన్ ఫాతిమా, దుమల్ల ప్రవీణ్, షాకీర్ అలీ, వేము ల నాగేష్, కామెరా శివాజీ, ఈర్నాల గంగన్న, ఏజాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# మామిడ్యాలలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలు సంతోషంగా ఉన్నారు
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 21 జూలై 2026 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో (ఆర్ అండ్ ఆర్ కాలనీ) నూతనంగా నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిచే భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ మహిళా సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు నిజమైన అండ లభిస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మాజీ పార్టీ మండల ప్రెసిడెంట్ తమ్మలి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్



ఎల్ల పోచయ్య, వంటిమామిడి మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, జిల్లా ప్రజాగల్ కాంగ్రెస్ ప్రజా సంఘటన అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్, మండల మాజీ సర్పంచ్ సత్య చారి, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డ్ మెంబర్లు ప్రదీప్ రెడ్డి, అనిల్ చారి, రంగయ్య, పచ్చిమాట్ల కవిత, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జీడికంట స్వామి, స్వామి, దాచారం రాజు, మహిళా సంఘ నాయకురాలు పి విజయ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్లూరులో 3,400 మొక్కల నాటకం పూర్తి

సోక్‌పిట్ల నిర్మాణంపై ఎంపీడీఓ శాంతమ్మ అవగాహన

-- పరిశుభ్ర గ్రామ నిర్మాణానికి చర్యలు

మర్పల్లి, జూలై 21 (విజన్ ఆంధ్ర): మండలంలోని పట్లూరు గ్రామ పంచాయతీలో హరితహారం కార్యక్రమం కింద మంజూరైన మొత్తం 3,400 మొక్కల ప్లాంటేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. మంగళవారం గ్రామంలో మొక్కల నాటకం, సోక్‌పిట్ల నిర్మాణంపై అవగాహన కార్యక్రమాలను ఎంపీడీఓ శాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శాంతమ్మ స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్డు పక్కన నాటేందుకు మంజూరైన 800 మొక్కల్లో, పట్లూరు--గణపూర్ రహదారిపై 400, పట్లూరు--పంచలింగాల రహదారిపై 400 మొక్కలు నాటడంతో రోడ్‌సైడ్ ప్లాంటేషన్ పూర్తయింది. అలాగే కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద నాలుగు వర్క్‌సైట్లలో ఒక్కో చోట 600 చొప్పున మొత్తం 2,400 మొక్కలు నాటారు. దీంతో గ్రామ పంచాయతీకి మంజూరైన 3,400 మొక్కల ప్లాంటేషన్ పూర్తయ్యాయని తెలిపారు.

మండలంలో 39 వేల మొక్కల నాటకం పూర్తి

మండల వ్యాప్తంగా మొత్తం 1.50 లక్షల మొక్కలు నాటాల్సి ఉండగా, హోమ్‌స్టెడ్ పథకం కింద 52 వేల మొక్కలను ఇంటింటికి పంపిణీ చేయనున్నారు. మిగిలిన 92 వేల మొక్కల ప్లాంటేషన్ కోసం ఇప్పటివరకు 85 వేల గుంతల తవ్వకం పూర్తయింది. ఈ రోజు నాటికి మండలంలో 39 వేల మొక్కల ప్లాంటేషన్ పూర్తయిందని, మిగిలిన మొక్కలను వర్ష పరిస్థితులను అనుసరించి రాబోయే రెండు మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

సోక్‌పిట్ల నిర్మాణంతో పరిశుభ్ర గ్రామం లక్ష్యం

పట్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 48 మంజూరు కాగా, ప్రతి ఇంటి వద్ద ఇండివిడ్యువల్ మ్యాజిక్ సోక్‌పిట్లు, స్థలం లేని



ప్రాంతాల్లో కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఇండివిడ్యువల్ మ్యాజిక్ సోక్‌పిట్ నిర్మించుకున్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం నుంచి రూ. 6,000 ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు. నాలుగు నుంచి ఐదు ఇళ్ల మురుగునీటిని ఒకేచోటకు మళ్లించి కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మించే విధానాన్ని వివరించారు. ఇప్పటికే గ్రామంలో 8 కమ్యూనిటీ సోక్‌పిట్లు నిర్మించగా, మరో 10 సోక్‌పిట్లు నిర్మిస్తే గ్రామంలో రోడ్లపై మురుగునీరు చేరకుండా పరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ , సర్పంచ్ ఆధ్వర్యంలో సోక్‌పిట్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి మార్కింగ్ చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి కుటుంబం తమ ఇంటి మురుగునీటిని సోక్‌పిట్లలోకి మళ్లించాలని సూచించారు. అలాగే మంచినీటిని మరిగించి తాగడం, మిషన్ భగీరథ తాగునీటినే వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏపీఓ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, విశ్వనాథం, కూలీలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పవై కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- డి ఆర్ డి వో రాథోడ్ రవీందర్

నార్నూర్,జులై 21(విజన్ ఆంధ్ర):మండలంలోని అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి,వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక,సామాజికంగా చేయూతనందించడమే సమావేశ అజీవిక యోజన (ఎస్పవై) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డీఆర్‌డీఓ కోచ్ రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్పవై కార్యక్రమ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కోచ్ గ్రామ స్థాయిలో అత్యంత పేద కుటుంబాలను గుర్తించి వారి జీవన పరిస్థితులను అధ్యయనం చేసి ప్రభుత్వ శాఖల ద్వారా అందించే సంక్షేమ పథకాలు ఉపాధి అవకాశాలు జీవనోపాధి కార్యక్రమాలు వారికి చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే కొత్తగా ఎంపికైన 34 మంది కోచ్‌లకు నియామక పత్రాలను అందజేసి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి అత్యంత నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ గోవిందరావు,డీపీఎం శోభారాణి,ఏపీఎంలు రాజారాం, రతన్ సింగ్,సీసీలు,సిబ్బంది,కోచ్‌లు పాల్గొన్నారు. సమావేశంలో కార్యక్రమ అమలు విధానం,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై చర్చించి, ప్రతి గ్రామంలో ఎస్పవై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు అందించాలి

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్, జూలై 21 :( విజన్ ఆంధ్ర( ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ, అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆయన వ్యవసాయ, నీటి పారుదల, ఆర్.డబ్ల్యు.ఎస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఆయా మండలాల వారీగా పంటల సాగు వివరాలు, తాగునీటి సరఫరా తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ రైతులు ఏ రకం పంటలు వేశారన్నది పరిశీలించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇంకనూ పంట విత్తుకోని రైతులు తక్కువ నీటి అవసరం అయ్యే ఆరుతడి పంటలు, ఆకు కూరలు, పందిరి కూరగాయల సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని అన్నారు. వర్షాభావ పరిస్థితుల గురించి ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని, తేమ నీటితో సాగయ్యే పంటల గురించి వారికి తెలియజేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు ఎంతో మేలు అని, ఈ దిశగా రైతులు ముందుకు వచ్చేలా చూడాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 6500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు అవుతోందని, ఈ సంవత్సరం మరో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగు జరిగేలా లక్ష్యం మేరకు కృషి చేయాలని అన్నారు. వివిధ రకాల పంటల సాగు కోసం అవసరమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. నేల స్వభావాన్ని బట్టి అనుకూలమైన పంటలు వేసుకునేందుకు వీలుగా భూసార పరీక్షలు జరిపించి, వాటి వివరాలు రైతులకు తెలుపాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని హితవు పలికారు.

అదేవిధంగా జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సరఫరాకు ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగానే కార్యాచరణ ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ఆయా జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించాలని, నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు.

సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించిన టీజీజెన్కో డైరెక్టర్ బి.నాగియా

- ఉత్పత్తి పెంపునకు పలు సూచనలు:
- ప్రెజెంటేషన్ ద్వారా మైన్ స్థితిగతులపై సమీక్ష



మల్హార్, జూలై 21 విజన్ ఆంధ్ర :భూపాలపల్లి జిల్లా లోని తాడిచర్ల కోల్ బ్లాక్ 01 ఓపెన్ కాస్ట్ మైన్ ను మంగళవారం టీజీజెన్కో కోల్ ఇ లాజిస్టిక్స్ డైరెక్టర్ బి.నాగియా సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన వెంట టీజీజెన్కో జీఎం పి.మోహన్ రావు, కేటీపీపీ సీఈ ఓఎండ్ఎమ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మైన్ సీనియర్ అధికారులు గని యొక్క ప్రస్తుత స్థితిగతులు, బొగ్గు మైనింగ్ ప్రక్రియను డైరెక్టర్‌కు డిజిటల్ ప్రెజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మైన్ వ్యూ పాయింట్ నుండి గని పనులను పరిశీలించిన డైరెక్టర్ బి.నాగియా, బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విలేకరి భూమయ్యకు

### పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ మఠం బిక్షపతి

అందోల్ జూలై 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం వార్త విలేకరి భూమయ్య కొద్ది రోజుల క్రితం పక్షవాతం (పారాలిసిస్) బారిన పడటంతో మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ మఠం బిక్షపతి పరామర్శించారు. ఈసందర్భంగా భూమయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఆయన త్వరగా కోలుకోవాలని భూమయ్య త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి పాత్రికేయ వృత్తిలో చురుకుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మాజీ మండల ప్రెసిడెంట్ మోహన్ రాథోడ్,మాజీ ఎంపీటీసీ సాయి కుమార్ , ఉప సర్పంచ్ పాండు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాజీంహుస్సేన్ తదితరులు పాల్గొని భూమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఎలినినో ప్రభావంపై గ్రామ సభలు



కుకునూరుపల్లి, జులై21, విజన్ ఆంధ్ర : ఎలినినో ప్రభావంపై మండల పరిధిలో మంగళవారం పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ మహబూబ్ అలీ పేర్కొన్నారు. ఎలినినో ప్రభావం దృష్ట్యా రైతులు పంట మార్పిడికి మొగ్గు చూపాలని ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ సభలలో అధికారులు సూచించారు. మండల పరిధిలోని మంగోలు, మెదినిపూర్, బొబ్బాయిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మధుమోహన్, దమ్మక్కపల్లి కర్ణాకర్, కన్నమైన సంపత్, ఎంపీవో నాగభూషణం, ఏఓ గోవింద రాజు, పలు శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్ లు, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ..

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య వెల్లడి..**

ఇల్లందు, జులై 21(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో 2026-27 విద్యా సంవత్సరానికి గాను పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల్లో అతిథి అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు తమ బయోడేటాతో కూడిన దరఖాస్తులను కళాశాలలో సమర్పించవలసిందిగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య తెలియజేశారు. అభ్యర్థులకు ఈ నెల 24 తేదీ ఉదయం 11 గంటలకు శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (లక్ష్మీదేవిపల్లి) కొత్తగూడెం లో ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తమ పీజీ కోర్సులలో 50 శాతం మార్కులు, మిగతా అభ్యర్థులు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. పీహెచ్‌డీ/నెట్/స్లెట్/సెట్ వంటి అదనపు అర్హతలు మరియు బోధనానుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# సర్ డిజిటలైజెషన్ 100% పూర్తి చేసిన బి.ఎల్.ఓ లకు సన్మానం

**- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటరు గణనలో పాల్గొనాలి - తహసీల్దార్ దత్తు రెడ్డి**



మెదక్ /రేగోడ్ జూలై 21(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలములో ఓటరు గణనలో భాగంగా సర్ డిజిటలైజెషన్ 100% పూర్తి చేసిన మొదటి ముగ్గురు బి.ఎల్.ఓ.లను,సూపర్ వైజర్ ఆర్.ఐ భవాని లను రేగోడ్ మండల తహసీల్దార్ దత్తు రెడ్డి సన్మానించడం జరిగింది.మండలంలోని మిగతా బి.ఎల్.ఓ.లు కూడా త్వరితగతిగా సర్ డిజిటలైజెషన్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు.ఒక ఓటరు ఒకే చోట ఓటు హక్కును కలిగి ఉండాలని తెలిపారు.ఎవరైన రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నట్లయితే వారికీ సంవత్సరం పాటు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.ఎన్నిక కమిషన్ నియమావలి తెలిపిన ప్రకారం ఒక ఓటరు గణన ఫారంలో తెలిపిన 12 రకాల ఐడి ప్రూఫ్ లలో ఎదో ఒకటి సంబందిత బి.ఎల్.ఓ.లకు చూయించి ఓటరు గణన ఫారంలో పూర్తి వివరాలు నింపి వారికీ అందచేయాలని తెలిపారు.ఎక్కడైన సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తేవాలని తహసీల్దార్ దత్తు రెడ్డి తెలిపారు.

# 108 పోస్టులకు 1,438 దరఖాస్తులు

నార్నూర్, జులై 21(విజన్ ఆంధ్ర):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అంగన్వాడి టీచర్,ఆయా పోస్టుల భర్తీ ప్రక్రియలో నార్నూర్ గాదిగూడ ఉమ్మడి మండలంలో మహిళల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 108 పోస్టుల భర్తీకి ఏకంగా 1,438 దరఖాస్తులు రావడంతో ఉద్యోగాలపై ఉన్న పోటీ మరోసారి స్పష్టమైంది. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్టిఫికెట్ పరిశీలనకు భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. నార్నూర్ మండలంలో 12 అంగన్వాడి టీచర్ పోస్టులు, 43 ఆయా పోస్టులు, గాదిగూడ మండలంలో 13 అంగన్వాడి టీచర్ పోస్టులు, 44 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ 108 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించగా, ఉమ్మడి మండలాల నుంచి మొత్తం 1,438 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శారద,ఎంపీడీవో పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత బుక్కులు లేనట్లేనా !

అనంతపురం జులై 21 ( విజన్ ఆంధ్ర ): జిల్లా లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాలు ఇస్తామని ప్రకటించి ఆఖరి తేదీ లోపల వివరాలు ఇచ్చిన వారికీ మాత్రమే పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ప్రగాడాలు పలికి నేటి వరకు ఉచిత పుస్తకాల పంపిణి హామీని నెరవేర్చకపోవడం చూస్తుంటే పంపిణి కార్యక్రమం అంతేనా! అనే సందేహం వ్యక్తం అవుతుందని పలువురు పాత్రికేయులు పేర్కొన్నారు. పైగా జర్లలిస్టులు పిల్లలతో కలిసి వచ్చిన వారికి మాత్రమే నోట్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని గొప్పలుచెప్పి ఎంతో ప్రయాసతో పేద జర్నలిస్టులు ఆఖరి తేదీ లోపల వివరాలను ఇచ్చి కూడా పుస్తకాలు పంపిణీ కోసం ఎదురు చూసే దుస్థితి నెలకొనడం చాలా బాధాకరమని పాత్రికేయులుఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు ఇచ్చి దాదాపు రెండు మాసాలు కావస్తుందని పైగా పాఠశాలలు కూడా ప్రారంభం జరిగి కూడా 42 రోజులు పూర్తి అయ్యాయని,అసలు నోట్ పుస్తకాలు ఇస్తారా! లేక ఇవ్వరా! అనేది సంగతి సంబంధిత నోట్ పుస్తకాల కార్యక్రమ నిర్వాహక నాయకులు తెలియజేయాలనీ విలేకరులు కోరారు.

# అయిజాంట్ ఫార్మాలో చట్టాలపై అవగాహన..

**ఉద్యోగుల్లో బాధ్యతాయుత భావన పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమం**
**-పేట్‌బషీరాబాద్ పోలీసులు, మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు, కుత్బుల్లాపూర్ షీ టీమ్ సంయుక్తంగా నిర్వహణ**
**-రోడ్డు భద్రత నుంచి సైబర్ నేరాల వరకు సమగ్ర అవగాహన**
**-మహిళల భద్రత, కార్యాలయ లైంగిక వేధింపుల నివారణపై ప్రత్యేక సూచనలు**
**-ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాల వివరణ**
**-సైబర్ మోసాల కొత్త పద్ధతులపై అప్రమత్తంగా ఉండాలని సూచన**
**-సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఉద్యోగులకు పిలుపు**

పేట్ బషీరాబాద్, జులై 21 (విజన్ ఆంధ్ర): ఉద్యోగుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో మైసమ్మగూడలోని అయిజాంట్ ఫార్మా కంపెనీలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్, మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు, కుత్బుల్లాపూర్ షీ టీమ్ సంయుక్తంగా నిర్వహించగా, కంపెనీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై సవివరంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలు, జరిమానాల గురించి వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా మహిళల భద్రత, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణ, మహిళల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని షీ టీమ్ అధికారులు వివరించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర సమయంలో అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి కూడా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో జరిగే మోసాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా జరిగే నేరాలపై కూడా అధికారులు ఉద్యోగులను అప్రమత్తం చేశారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన పెరగడం ద్వారా వ్యక్తిగత



భద్రతతో పాటు సమాజంలో నేరాల నియంత్రణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఉద్యోగుల్లో సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయిజాంట్ ఫార్మా యాజమాన్యం, పోలీసు అధికారులు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, షీ టీమ్ సభ్యులు పాల్గొని ఉద్యోగుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమాన్ని ఉద్యోగులు ఆసక్తిగా వీక్షించి, పోలీసు శాఖ చేపడుతున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను అభినందించారు.

## సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పలుస రామన్ గౌడ్ ఎన్నిక.

వీపనగండ్ల మండలం లో సర్పంచుల సంఘం సమావేశం ఎజూఎశీ ఆఫీసులో ఉదయం 12 గంటలకు మండల నూతన కమిటీ ఎన్నిక గురించి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్లందరూ ఏకగ్రీవంగా మండల అధ్యక్షులుగా పలుస రామన్ గౌడ్. ఉపాధ్యక్షులుగా బాలరాజు. ప్రధాన కార్యదర్శిగా దొడ్ల కవిత. కోశాధికారిగా గోపి నాయక్, ప్రచార కార్యదర్శిగా రాముడు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు రామన్ గౌడు మాట్లాడుతూ మన మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కోసం కృషి చేస్తానని, సర్పంచుల సమస్యలపై కూడా పనిచేస్తానని వారన్నారు. సర్పంచుల నూతన కమిటీకి ఎంపీడీవో శ్రీనివాస్, ౹ా× నరేష్ గార్లు ఇతర మండల అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలపడం జరిగింది.

## లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

**- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 21 : జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

రాహుల్ గాంధీ ,మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ ఇతర ముఖ్య నేతల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నానని,అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జీ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని,నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు.నీట్ పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.

పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించి, వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేయాలని,దేశ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాదు, వారి సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ బాధ్యత అని కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు.

ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలిపే హక్కును హరించే చర్యలు దేశానికి మంచివి కావని,కేంద్ర ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను వీడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలన్నారు.

# కాలుష్య రక్కసి బారిన మంజీరా

చౌటకూర్ జూలై 21 (విజన్ ఆంధ్ర):– మంజీరా.. ఈ పేరు వింటేనే ఉమ్మడి మెదక్ జిల్లా రైతన్నల గుండెల్లో ఒక రకమైన ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుంది. ఉమ్మడి జిల్లా దాహార్తిని తీర్చడంతో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్న మంజీరా నదీ పరివాహక ప్రాంతం నేడు కాలుష్య కాసారంగా మారుతోంది. ఒకప్పుడు స్వచ్ఛమైన అమృత ధారలతో కలకలలాడిన మంజీరా తీరంలో అడ్డూ అదుపూ లేకుండా వెలసిన కాలుష్యకారక పరిశ్రమల వ్యర్థాల వల్ల నది తన సహజత్వాన్ని పూర్తిగా కోల్పోయి నురుగులు కక్కుతోంది. అనుమతులు ఇచ్చిన ప్రభుత్వాలు, వాటిని పర్యవేక్షించాల్సిన (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు )అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో మంజీరా కాలకూట విషంగా మారుతోందని తీరప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సింగూరు దిగువన ఫ్యాక్టరీల యథేచ్ఛ రసాయన వ్యర్థాలు

చౌటకూర్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు నుండి మంజీరా దిగువకు ప్రవహించే కొద్దీ కాలుష్య తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుతోంది. శివ్వంపేట శివారులో ఉన్న పలు పరిశ్రమల నుండి వెలువడే రసాయన వ్యర్థాలు నేరుగా నదీ ప్రవాహంలో కలిసిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఫ్యాక్టరీల యాజమాన్యాలు రహస్యంగా రాత్రివేళల్లో భూగర్భ పైప్‌లైన్లు వేసి మరీ కాలుష్య జలాలను నదిలోకి విడుదల చేస్తున్నాయి.ముఖ్యంగా మంజీరా బ్యారేజ్ దిగువ భాగంలో ఉన్న ఫసల్వాదిలోని చక్కెర ఫ్యాక్టరీ , అలాగే శివ్వంపేట పరిధిలోని చార్మినార్ బ్రివరీ పరిశ్రమల నుండి



వెలువడే ఘాటైన రసాయన వ్యర్థ జలాలు నేరుగా మంజీరా ప్రవాహంలో కలవడం వల్ల నీరంతా రంగుమారి దుర్గంధం వెదజల్లుతోంది.మూగజీవాల అస్వస్థత -- పెద్ద ఎత్తున చనిపోతున్న చేపలు

కలుషితమైన మంజీరా జలాలను తాగి తీరప్రాంత గ్రామాల్లోని పశువులు, గొర్రెలు, మేకలు తీవ్ర అనారోగ్య బారిన పడుతున్నాయి. నదిలో విష రసాయనాలు కలవడంతో నీటిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయి, శివ్వంపేట, లింగంపల్లి, కోర్పోల్ గ్రామాల పరిధిలోని నదీ మడుగుల్లో వేలాది టన్నుల చేపలు మృత్యువాత పడుతున్నాయి. నీటి ఉపరితలంపై చనిపోయిన చేపలు తేలియాడుతుండటంతో కాలుష్య తీవ్రతకు అద్దం పడుతోంది.దీనివల్ల నదిపైనే ఆధారపడి జీవిస్తున్న వందలాది మత్స్యకార కుటుంబాలు తమ ఉపాధిని పూర్తిగా కోల్పోయి రోడ్డున పడుతున్నాయి. పరిశ్రమల కలుషిత జలాల వల్ల నీటిని వినియోగించుకోలేకపోతున్నామని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కనీస స్పందన కరువైందని గ్రామీణులు మండిపడుతున్నారు



.నక్కవాగు ప్రకోపం -- బీడువారుతున్న పచ్చని పొలాలు ఒకవైపు పారిశ్రామిక వ్యర్థ జలాలు మంజీరాను విషతుల్యం చేస్తుంటే, మరోవైపు పాటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం నుండి వచ్చే 'నక్కవాగు' కాలుష్యం మంజీరాను మరింత ఆగం చేస్తోంది. అవకాశ దొరికినప్పుడల్లా పారిశ్రామిక యాజమాన్యాలు కాలుష్య జలాలను నదిలోకి వదులుతుండటంతో, ఈ విషరసాయనాలు నేరుగా భూగర్భంలోకి ఇంకిపోతున్నాయి.దీని ప్రభావంతో పరివాహక ప్రాంతంలోని భూగర్భ జలాలు విషపూరితమై, ఒకప్పుడు పచ్చగా కళకళలాడిన సాగుభూములు నేడు పంటలు పండక బీడు భూములుగా మారుతున్నాయి. నదీ తీరానికి వెళ్తేనే భరించలేని రసాయన దుర్గంధం వస్తోందని, ఇక్కడి నీటిని వాడటం వల్ల ప్రజలు తీవ్రమైన చర్మవ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. .శివ్వంపేట గ్రామస్థుల డిమాండ్ (బైట్స్): “ఒకప్పుడు మంజీరా నీళ్లు తాగితే అమృతంలా ఉండేవి. కానీ ఇప్పుడు ఫ్యాక్టరీల వాళ్లు పైపులు వేసి విషాన్ని నదిలోకి కలుపుతున్నారు. నీళ్లు తాగిన పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి, నదిలో చేపలన్నీ చనిపోయి కుళ్లిపోతున్నాయి. పొలాల్లోకి ఈ నీళ్లు పెడితే పంటలు ఎండిపోతున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వెంటనే అక్రమ పైప్‌లైన్లను తొలగించి, కాలుష్యం చిమ్ముతున్న ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మంజీరా నదిని కాలుష్య రక్కసి నుండి కాపాడి మా ప్రాణాలను, జీవనోపాధిని కాపాడాలి

# గుంతలమయమైన రహదారికి తాత్కాలిక మరమ్మతులు..

## ప్రజాప్రతినిధులు, అధికారుల చర్యలు



చౌటకూర్, జులై 21 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని సింగూర్ చౌరస్తా నుంచి గొంగ్లూర్--గంగోజీపేట మధ్య రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో వరుస ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల ఈ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తి కోమాలో చికిత్స పొందుతున్నాడు. మరో ఇద్దరు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, మండల అధికారుల సహకారంతో రహదారిపై ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చి మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రయాణికులకు కొంత మేర ఉపశమనం లభించింది. అయితే ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె కిష్టయ్య, సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, ఆలూరి బ్రహ్మానందరెడ్డి, పుట్టి కిష్టయ్య, పల్లె చంద్రకిరణ్, సున్నపు రాములు, పల్లె సూర్యకిరణ్, కుమ్మరి గోవర్ధన్, కంటిని బాల్‌రాజ్, పుట్టి నాగరాజ్, శగాలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్. ఇటీవల యూఎస్ ఓపెన్ టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన కిడాంబి శ్రీకాంత్**

# లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్‌కు నూతన సారథ్యం

అధ్యక్షుడిగా రవికుమార్ అనుములశెట్టి బాధ్యతల స్వీకారం

-కార్యదర్శిగా మహంకాళి రావు, కోశాధికారిగా కర్ణ శ్రీనివాస్ ఎన్నిక

-30 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

-జీడిమెట్ల జేఐవి హాల్‌లో ఘనంగా 15వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం

-సేవా కార్యక్రమాల్లో సికింద్రాబాద్ నార్త్ క్లబ్ ఆదర్శమని వక్తల ప్రశంసలు

-మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద ఉచిత అల్పాహార సేవలు అభినందనీయం

-సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని నాయకుల ఆకాంక్ష

కుత్బుల్లాపూర్, జులై 21 ( విజన్ ఆంధ్ర): లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ 15వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం మంగళవారం జీడిమెట్లలోని జేఐవి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షుడిగా రవికుమార్ అనుములశెట్టి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులతో పాటు 30 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320-బి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవంతి రెడ్డి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవీటీ ఏరియా లీడర్ ఆవుల గోపాలరావు మాట్లాడుతూ, జిల్లా 320-బిలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సమాజ సేవలో ఈ క్లబ్ నిరంతరం ముందుంటూ, ముఖ్యంగా మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద ప్రతిరోజూ అవసరమైన వారికి ఉచిత అల్పాహారం అందించడం అభినందనీయమని కొనియాడారు. నూతన కమిటీలో మహంకాళి రావు కార్యదర్శిగా, కర్ణ శ్రీనివాస్ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సమాజ సేవను మరింత విస్తృత స్థాయిలో కొనసాగిస్తూ క్లబ్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు రవికుమార్ అనుములశెట్టి తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, 320-బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ప్రముఖులు రాజేంద్ర ప్రసాద్, దీపక్ భట్టాచార్య, విజయ్ కుమార్ శెట్టి, వినోద్ జాదవ్,



ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలే లయన్స్ ఉద్యమానికి ప్రాణమని, నూతన కమిటీ నాయకత్వంలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాల్‌కు ముందస్తు కార్యాచరణే ఆయుధం

**ప్రకృతి వైపరీత్యాలను అరికట్టలేం.. నష్టాలను మాత్రం తగ్గించొచ్చు: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలపై ఎల్‌నినో ప్రభావానికి సంసిద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష**

**-వరి స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలి**

**-జలసిరి కార్యక్రమంతో వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ**

**-శాఖల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచన**

కుత్బుల్లాపూర్, జులై 21 (విజన్ ఆంధ్ర); ప్రకృతి వైపరీత్యాలను పూర్తిగా అరికట్టడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు, సమర్థవంతమైన నివారణ చర్యలతో నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు వికాస్ రాజ్, సవ్యసాచి ఘోష్, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తదితరులతో కలిసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా ఉలవలు, పెసర్లు, కందులు, మినుములు, వేరుశనగ వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను రైతులు ఎంచుకోవాలని స్పీకర్ సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల సలహాలతో అధిక ఆదాయం ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.

### ఉద్యాన పంటలకు ప్రాధాన్యం

కూరగాయలు, పూల సాగు, పండ్ల తోటలను విస్తరించడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా రైతులకు సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

### జలసిరితో నీటి సంరక్షణ

వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ జీవనోపాధి బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని స్పీకర్ అన్నారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి గుంటల నిర్మాణం, వృథాగా పారే నీటిని నిల్వ చేసే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో చిన్న నీటి గుంటలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### నీటి వృథా నివారణకు చర్యలు

మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో పైపు లీకేజీలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించి నీటి వృథాను అరికట్టాలని స్పీకర్ స్పష్టం చేశారు. నీటి ప్రతి బొట్టును సంరక్షించే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

### రైతులకు చీఫ్ విప్ సూచనలు

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, పూల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు.

### శాఖల యాక్షన్ ప్లాన్‌ల ప్రదర్శన

సమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు తమ యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్లను స్పీకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మూడు జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్‌తో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం, ప్రజల్లో హర్షం



బిచ్కుంద, జులై 21 (విజన్ ఆంధ్ర ) : పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో సెంట్రల్ లైటింగ్‌తో కూడిన రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాన రహదారిపై డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పోల్స్ ఏర్పాటు, రోడ్డు విస్తరణ తదితర పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. పనులు ప్రారంభించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పనులు పూర్తయిన తర్వాత రాత్రి వేళల్లో ప్రయాణికులకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రోడ్డు భద్రత మెరుగుపడనుంది. అలాగే పట్టణానికి మరింత ఆకర్షణీయమైన రూపు రానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కూతురు తొలి పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడికి సేవా కానుక

### పాప రిహాన్షి జన్మదినం సందర్భంగా కుర్చీలు విరాళం.



కొండాపూర్ విజన్ ఆంధ్ర జులై 21 : సమాజానికి సేవ చేయాలనే మంచి సంకల్పంతో చిన్నారి రిహాన్షి తొలి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు ఆంజనేయులు -- ప్రత్యూష స్థానిక గంగారం అంగన్వాడి -2 కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలను ఉచితంగా అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తమ కుమార్తె తొలి పుట్టినరోజును సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అంగన్వాడి కేంద్రానికి తమ వంతు సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని" తెలిపారు.

అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్ర అభివృద్ధికి అవసరమైన వస్తువులను విరాళంగా అందిస్తూ సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ సేవా కార్యక్రమం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు

గోపాల్ పేట జూలై 21(విజన్ ఆంధ్ర): గోపాల్పేట మండల కేంద్రంలో ఆషాడం మాసంలో పెద్దమ్మతల్లి బోనాలు కనుల పండగ జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు మరియు పిల్లలు ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని పెద్దమ్మ గుడికి కలిసికట్టుగా వెళ్లి దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



గారు మరియు గ్రామ సర్పంచ్ కర్రోళ్లస్వప్న భాస్కర్, గ్రామ పెద్దలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# వెంకట సాయి నగర్ కాలనీ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చొరవ..

### - కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి

ఉప్పల్, జులై 21 (విజన్ ఆంధ్ర ): వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు, ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారు లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి కాలనీలోని పలు అంతర్గత వీధులు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, ఇతర సేవా వాహనాలు కాలనీలోకి సులభంగా చేరుకోలేని పరిస్థితి నెలకొన్నదని వివరించారు.

అదేవిధంగా రోడ్లు సరిగా లేకపోవడంతో దుమ్ము, బురద కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కాలనీలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు సంవత్సరాలుగా సీసీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించి వెంటనే స్పందించారు. కాలనీలో సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని కోరుతూ సంబంధిత జోనల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా తన సిఫారసు లేఖను పంపించారు. కాలనీ మొత్తం రోడ్లకు సమగ్ర ఎస్టిమేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొంటూ, కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సీసీ రోడ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు , ఎండి జాంగిర్ , కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వైద్యం కోసం ఎడ్లబండి మార్గమే దారి





వాజేడు,జూలై21(విజన్ ఆంధ్ర): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చీకుపల్లి, పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య గల 163వ జాతీయ రహదారిపై ఇసుక వాగు నూతన వంతెన నిర్మాణ పనులు జరుగుతుండడంతో డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఆ డైవర్షన్ రోడ్డు మంగళవారం తెగి కొట్టుకుపోవడంతో వాజేడు మండలంలో సుమారు 25 గ్రామాలతో పాటు అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అత్యవసర వైద్య సేవలు 108 కూడా రాని పరిస్థితిలో వైద్యం కోసం ఎడ్ల బండి మార్గమే దారి అయింది. వివరాల్లోకి వెళితే... అయ్యవారిపేట గ్రామానికి చెందిన కావేరి అనూష 5వ కాన్పు కోసం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం వెళ్ళింది. వైద్య సిబ్బంది సురక్షితంగా ప్రసవం చేశారు. అయితే హిమోగ్లోబిన్ 5 గ్రాములు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఏటూరునాగారం ఆసుపత్రికి రిఫర్ చేయాలని నిర్ణయించారు. జాతీయ రహదారి తెగిపోవడంతో అంబులెన్స్ కూడా వెళ్లే పరిస్థితి లేదు. దీంతో అధికారులు సమన్వయంతో పేరూరు ఆసుపత్రి నుండి శ్రీరామ్ నగర్ గ్రామానికి తల్లి, బిడ్డను ఆటోలో తరలించారు. అనంతరం గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లో ఎడ్ల బండి మార్గం... గుండా రెండు వాగులు దాటించి కొయవీరాపురం గ్రామానికి చేర్చారు. అక్కడి నుండి 108 అంబులెన్స్ లో ఏటూరునాగారం ఆస్పత్రికి తరలించారు. అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లి,బిడ్డను అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఆసుపత్రికి తరలించారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి.

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి.

వెల్దండ జూలై 21 (విజన్ ఆంధ్ర) : దేశవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంలో ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా బీఎల్ఓలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పుట్టా రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న గోలి శ్రీనివాసరెడ్డి, ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, ముఖ్యంగా బీఎల్ఓలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత పాటించాలని, ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓ లేదా ఎన్నికల అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు జంగిలి నిరంజన్,అంజి మాస్టర్, పోలె అశోక్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు నాయక్, శుక్రు నాయక్, విజయ్ గౌడ్, గోరటి కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి సుఖశాంతుల కోసం విశ్వశాంతి మహాయాగం



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జూలై 21: ప్రపంచ మానవాళి సుఖశాంతులు, దేశ ప్రజల ఆయురారోగ్యాలు, రైతాంగ సంక్షేమం కోసం నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్ర 91వ విశ్వశాంతి మహాయాగం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆయుత చండీ--అతిరుద్ర మహాయాగం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం యాగశాలను సందర్శించి వేదపండితుల ఆశీర్వాదం పొందారు. వర్షాభావం తొలగి రైతు ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలి

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు

**- యాగ ఫలంతో సమృద్ధిగా వర్షాలు కురవాలి.. రైతులు సుభిక్షంగా జీవించాలి: గోలి శ్రీనివాస్ రెడ్డి**

**- ఆగస్టు 3 వరకు హోమాలు, ప్రత్యేక పూజలు.. భక్తులతో కళకళలాడిన యాగశాల**

దేశంలోని అనేక ప్రాంతాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు. ఈ మహాయాగ ఫలంతో ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు నిండి, పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని ఆకాంక్షించారు. రైతు కుటుంబాల్లో సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని దైవాన్ని ప్రార్థించారు. రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి భారతీయ సంస్కృతి దిక్సూచి భారతీయ సనాతన సంప్రదాయంలో యాగాలు, యజ్ఞాలకు విశిష్ట స్థానం ఉందని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ శాంతి, ప్రకృతి సమతుల్యత, మానవాళి సంక్షేమం కోసం నిర్వహించే ఇటువంటి మహాయాగాలు సమాజానికి సానుకూల శక్తిని అందిస్తాయని చెప్పారు. మత, కుల భేదాలకు అతీతంగా ప్రజలు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శాంతి, సామరస్యాల కోసం ప్రార్థించడం అభినందనీయమన్నారు.

ఆగస్టు 3 వరకు యాగాలు

శ్రీశ్రీ కృష్ణ చైతన్య పరిశుద్ధానంద స్వామి మాట్లాడుతూ విశ్వశాంతి, లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం ఫలితం ప్రపంచ ప్రజలందరికీ అందుతుందని తెలిపారు. ఆగస్టు 3 వరకు వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు.

భక్తిశ్రద్ధల మధ్య యాగ మహోత్సవం

మంగళవారం శ్రీ ఆంజనేయ మన్యు పాశుపత హోమం, చండీ హోమం, నవగ్రహ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అభయాంజనేయ స్వామివారికి లక్ష తమలపాకుల అర్చన, సింధూర అర్చన ఘనంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణాలు నిర్వహించగా, రాత్రి కళ్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్‌బాబు, బీచని బాలకృష్ణ, పోలా సురేందర్, మదన మురళి, జూలూరు ప్రకాష్, రాజేందర్, కల్మిచర్ల గోపాల్, వట్టెపు బాలయ్య, సింగం విజయ్ గౌడ్, పుట్ట రామిరెడ్డి, నాగులు నాయక్, కృష్ణారెడ్డి, జంగిలి నిరంజన్, చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్, పాండు, నరేష్, రమేష్, ప్రవీణ్, గణేష్, బాలరాజ్, తిరుపతి రెడ్డి, శంకర్, అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వేదపండితులు, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వెల్టూరులో అనుమానాస్పద డీఏపీ పట్టివేత

## 200 బస్తాలు స్వాధీనం.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

వనపర్తి బ్యూరో , జూలై 21 (విజన్ ఆంధ్ర ):వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో అనుమానాస్పద డీఏపీ ఎరువుల సరఫరా కలకలం రేపింది. నకిలీ డీఏపీని విక్రయిస్తున్నారనే రైతుల ఫిర్యాదుతో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, టీఎ 05 ఖజు 6751 నంబర్ గల డీసీఎంలో సుమారు 200 డీఏపీ బస్తాలను గ్రామానికి తరలించి విక్రయానికి సిద్ధం చేశారు. ఈ ఎరువులు గద్వాల మీదుగా కర్ణాటక నుంచి తీసుకొచ్చినవని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. బస్తాల నాణ్యతపై సందేహం రావడంతో వెంటనే వ్యవసాయ శాఖ, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న చిన్నంబావి పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందులోని 200 డీఏపీ బస్తాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించగా, వాహనం పట్టుబడిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత నిర్ధారణ పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపినట్లు వెల్లడించారు. పరీక్షల ఫలితాలు వచ్చిన అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా, చిన్నంబావి మండలంలో నకిలీ ఎరువుల విక్రయాలు కొనసాగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారిని పలుమార్లు ఫోన్‌లో సంప్రదించినా స్పందించడం లేదని రైతులు, విలేకరులు వాపోతున్నారు. అధికారులు సమర్థంగా పర్యవేక్షణ చేయకపోవడంతో అక్రమ వ్యాపారులు రెచ్చిపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్‌లో నకిలీ ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఒక డీఏపీ బస్తాను రూ.1,550కు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు నకిలీ ఎరువుల విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మాజీ సింగిల్ విండో అధ్యక్షుని పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి

పెబ్బేరు , జులై 21( విజన్ ఆంధ్ర ): పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నారమ్మ గారి తిక్క రెడ్డి మరణవార్త తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం నివాసానికి చేరుకొని తిక్క రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తిక్క రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తిక్క రెడ్డి రైతుల సంక్షేమానికి గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాయకుడని కొనియాడారు ఆయన మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు రైతు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు తిక్క రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు కార్యక్రమంలో



అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి గ్రామ సర్పంచ్ హేమలత బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు వెంకటేష్ రాజశేఖర్ సాయినాథ్ మధు వేణు రెడ్డి వెంకటస్వామి బుచ్చన్న వేణు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు..



మక్తల్,జూలై 21 విజన్ ఆంధ్ర : ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు మంగళవారం మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మునిసిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, వార్డు కౌన్సిలర్లు అల్మారి పావని, రహీం పటేల్, కలాల్ శ్రీ విద్యానిల గౌడ్ ,వెంకటేష్ ,శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీనువాసులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్మారి రవికుమార్ రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంత్రి వాకిటి శ్రీహరి రాజకీయ గురువు అయినా మల్లికార్జున్ ఖర్గే... దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అట్టడుగు స్థాయి నుంచి జాతీయ అధ్యక్షుడిగా ఎదిగిన ఘనత ఆయన సొంతమని కొనియాడారు. స్వతంత్ర భారత చరిత్రలో ఎంతోమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను చూసిన చరిత్ర ఆయనదని, కాంగ్రెస్ పార్టీ కి ఆయన ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఓబులేష్, చెన్నయ్య గౌడ్, కల్మారి గోవర్ధన్, వాకిటి భాస్కర్ ,గుంతలి రవి, అఫ్రోజ్, సురేష్ కుమార్ , నాదర్ , నవీద్ , వసీం తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో మల్లీ దశ ఉద్యమకారుడు మాణిక్ బాబుకు ఘన నివాళులు

అచ్చంపేట జూలై 21 (విజన్ ఆంధ్ర)మల్లీ దశ ఉద్యమకారుడు మాణిక్ బాబు అకాల మరణం చెందడం జరిగింది ఈ సందర్భంగా మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో జేఏసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మల్లి దశ ఉద్యమంలో మాణిక్ బాబు చురుకైన పాత్ర పోషించి ఉద్యమకారుడిగా గ్రామ సర్పంచిగా సేవలందించిన మాణిక్ బాబు అకాల మరణం చాలా బాధాకరమని అన్నారు ఆయన కుటుంబానికి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్ నాయకులు బిచ్చ నాయక్ నరసింహ గౌడ్ బాలాజీ గౌరీ శంకర్ పర్వతాలు యాదయ్య గోపాల్ పాండు మీడియా ఇంచార్జి మహబూబ్ అలీ భాస్కర్ మోహన్, రామకోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## - పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ జులై 21:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వేను నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 100% పూర్తి చేయాలని, రాష్ట్రంలోని ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి బూత్ లో ఎవరైనా ఎన్యుమరేషన్ ఫారం నింపని వారు ఉంటే ఇంటింటికి వెళ్లి వాటిని పూర్తి చేసే బాధ్యత బూత్ లెవల్ ఏజెంట్ల పైనే ఉంది అని ,కావున బూత్ లెవెల్ ఏజెంట్లు తమ బూత్ లో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఫామ్ లో నింపడంలో సహాయం అందించాలని అన్నారు. అదేవిధంగా సూపర్వైజర్లు కోఆర్డినేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ 100% అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 61 శాతం పూర్తయిందని దీనిని 100% చేసే విధంగా హెల్ప్ డేస్కులు పెట్టి మరి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి అర్బన్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ ఆకుల లలిత, మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, రాష్ట్ర కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్ ,పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్ కేశ వేణు, జావిద్ అక్రమ్ మరియు డిసిసి కార్యవర్గ సభ్యులు డివిజన్ అధ్యక్షులు ,డివిజన్ ఇన్చార్జులు ,కార్పొరేటర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు..



## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి

చౌటకూర్, జూలై 21 : చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌పై మాజీ కో–ఆప్షన్ సభ్యుడు అలీం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. శంకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులో ఉన్న ఓ బీరు పరిశ్రమ యాజమాన్యం గ్రామ పంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే పెద్ద నిర్మాణ పనులు చేపట్టిందని ఆయన ఆరోపించారు. పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ వాటిని నిలువరించడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విఫలమయ్యారని, నిబంధనలను ఉల్లంఘిస్తూ పనులు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపడుతున్న నిర్మాణాల వల్ల భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా కొనసాగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని, సంబంధిత పరిశ్రమ యాజమాన్యంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సమర్పించిన వినతిపత్రంలో అలీం కోరారు. అలాగే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను నిర్ధారించి, గ్రామ పంచాయతీ చట్టాలు మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు. అధికారుల విచారణ అనంతరం ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కొడంగల్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ ను సీఎం పరిశీలించారు. అనంతరం అక్కడే కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి మక్తల్–నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం ఆరా తీశారు. ప్రాజెక్టు భూ సేకరణ విషయంలో జాప్యం జరగొద్దని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు భూసేకరణకు అవసరమైన సర్వేయర్లతో పాటు బడ్జెట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలనారు. భూసేకరణ పూర్తి చేసి టెండర్ ప్రాసెస్ మొదలు పెట్టాలని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సీఎం పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనలో పురోగతిపై అధికారులకు ఆదేశాలిచ్చారు. నియోజకవర్గంలో ఏ తండాలో రోడ్డు లేదన్న మాట వినిపించొద్దని, ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చూడాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామపంచాయతీ భవనాలను నిర్మించాలని తెలిపారు. ఈఈ స్థాయి అధికారిని నియమించి నిరంతరం పనులు పర్యవేక్షించాలని సూచించారు. ఎల్నినో నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలతోపాటు బస్ స్టేషన్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు

హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలన

హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ లో నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులు నిదానంగా సాగడంపై అధికారులపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతీ ప్రాజెక్టుకు సంబంధించి నెలవారీ పురోగతిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ కు వెనకాడొద్దని ఆదేశించారు. హబ్ కు భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యం జరగడంపై అధికారులపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా ప్లాట్ల పట్టాలు లబ్దిదారులకు అందజేయాలని ఆదేశించారు.

ఎడ్యుకేషన్ హబ్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజనీరింగ్ కళాశాల, హాస్టల్స్, వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియో థెరపీ పారా మెడికల్ కళాశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఇకనుంచి ప్రతీ నెలా పనుల పురోగతిపై పరిశీలిస్తానని... ప్రతీ నెల ఒక రోజు సైట్ లోనే బస చేస్తానని అధికారులకు తెలిపారు. ఆగస్టు 30 న మళ్లీ వస్తానని, ఎడ్యుకేషన్ హబ్ లోనే సమీక్ష నిర్వహించి అక్కడే బస చేస్తానని సీఎం తెలిపారు. పర్యటనలో సీఎంతో పాటు ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి

# స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

-2026--27 విద్యా సంవత్సరానికి 5, 9 తరగతుల ప్రవేశాలకు మరో అవకాశం

-జూలై 27న జిన్నారం గురుకుల పాఠశాలలో ప్రత్యేక కౌన్సెలింగ్

-హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–-మల్కాజిగిరి జిల్లాల విద్యార్థులకు అవకాశం

కుత్బుల్లాపూర్, జూలై 21 (విజన్ ఆంధ్ర) తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలో 2026–-27 విద్యా సంవత్సరానికి ఐదో, తొమ్మిదో తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–-మల్కాజిగిరి జిల్లాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌ను జూలై 27 (సోమవారం) ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర)లిలిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా తమ తల్లిదండ్రులతో కలిసి హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రవేశాల సందర్భంగా విద్యార్థులు బోనాఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (కాస్ట్ సర్టిఫికేట్), 2026 సంవత్సరానికి సంబంధించిన ఆదాయ ధ్రువీకరణ పత్రం (ఇన్‌కమ్ సర్టిఫికేట్) ఒరిజినల్స్‌తో పాటు అవసరమైన జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని అధికారులు స్పష్టం చేశారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేకుంటే ప్రవేశ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఖాళీ సీట్ల సమాచారం, ఇతర సందేహాల నివృత్తి కోసం సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్లు విడుదల చేసిన సంప్రదింపు నంబర్లను వినియోగించాలని సూచించారు. నాణ్యమైన గురుకుల విద్యను అందిపుచ్చుకునేందుకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్ విజ్ఞప్తి చేశారు.

# చౌటకూర్‌లో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయుల డిమాండ్

చౌటకూర్, జూలై 21 (విజన్ ఆంధ్ర) :- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్టీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం చౌటకూర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) అనురాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఎన్నికల హామీలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈవో అనురాధ, సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని తెలిపారు.

